విజేతలుగా తిరిగి రండి

# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 2 సంపుటి : 13 - సంచిక 184 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ ఆదివారం 17- 11 - 2024 పేజీలు : 8

## 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాం: చంద్రబాబు

మూడు పార్టీలను పవన్ కల్యాణ్ కలిపారన్న చంద్రబాబు

ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని ముందే ఊహించామని వ్యాఖ్య

కూటమి సుదీర్ఘకాలం కొనసాగుతుందన్న చంద్రబాబు

2లో

## తమ్ముడి పార్థివ దేహానికి సీఎం చంద్రబాబు నివాళులు

సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు, నటుడు రానా రోహిత్ తండ్రి రామ్మూర్తి నాయుడు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఇవాళ మరణించారు. తాజాగా చంద్రబాబు తన తమ్ముడి రామ్మూర్తినాయుడి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు బాలకృష్ణ కూడా ఉన్నారు.

## కౌన్ బనేగా ఎమ్మెల్సీ ?

కుర్చీ దక్కించుకోవాలి.. చట్టసభల్లో అడుగు పెట్టాలి.. దీని కోసం పొలిటికల్ లీడర్లు పడే కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఒక్క చాన్స్.. ఒకే ఒక్క చాన్స్ అంటూ.. తనదైన రోజు కోసం, అవకాశం కోసం ఏళ్లుగా ఎదురుచూస్తుంటారు. అలాంటి రోజే.. మరికొన్ని నెలల్లో రాబోతోంది. తెలంగాణ శాసన మండలిలో.. వచ్చే ఏడాది మార్చి నుంచి మే వరకు దాదాపు 9 స్థానాలు ఖాళీ కాబోతున్నాయ్. ఇందులో మెజారిటీ స్థానాలను అధికార కాంగ్రెస్ కైవసం చేసుకోనుంది. దీంతో హస్తం పార్టీలో నేతలంతా ఎవరి ప్రయత్నాలు వారు మొదలుపెట్టారు. ఇంతకీ ఎమ్మెల్సీ రేసులో ఉంది ఎవరు.. ఎవరికి పదవులు దక్కే అవకాశాలు ఉన్నాయ్.

### ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ సీట్ల కోసం భారీ పోటీ..

టీచర్లు, గ్రాడ్యుయేట్, లోకల్‌బాడీ కోటా సంగతి ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ సీట్ల కోసం కాంగ్రెస్‌లో భారీ పోటీ కనిపిస్తోంది. పొత్తుల కారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న నేతలతో పాటు.. మరికొందరికి హామీలు ఇచ్చింది పార్టీ అధిష్టానం. దీంతో ఈసారి అవకాశం ఎవరికి దక్కుతుందా అనే ఆసక్తి కనిపిస్తోంది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ కోటాలో ఎమ్మెల్సీగా జీవన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే మార్చిలో ఈ స్థానం ఖాళీ అవుతోంది. ఐతే ఈ కోటాలో ఎమ్మెల్సీ పోటీకి తాను దూరంగా ఉంటానని జీవన్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించగా.. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డితో పాటు, కరీంనగర్ నుంచి ఎంపీగా పోటీ చేసిన వెలిచాల రాజేందర్ రావు.. ఈ సీటు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. వీరిలో ఎవరికి చాన్స్ దక్కుతుందన్నది ఆసక్తి రేపుతోంది.

-మిగతా2లో

## రాహుల్ గాంధీ హెలికాప్టర్ లో ఈసీ సోదాలు

మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు

తనిఖీలు ముమ్మరం చేసిన ఎన్నికల సంఘం

నిన్న అమిత్ షా హెలికాప్టర్ లో సోదాలు

నేడు మహారాష్ట్రలోని అమరావతి వచ్చిన రాహుల్ గాంధీ

మహారాష్ట్ర చీఫ్ బ్యూరో పల్లె వెలుగు న్యూస్

మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం తనిఖీలు ముమ్మరం చేసింది. నిన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా హెలికాప్టర్ ను తనిఖీ చేసిన ఈసీ... నేడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెలికాప్టర్ లో సోదాలు చేపట్టింది.

మహారాష్ట్రలోని అమరావతి ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేసేందుకు రాహుల్ గాంధీ హెలికాప్టర్ లో వచ్చారు. అయితే, ఎన్నికల అధికారుల బృందం హెలికాప్టర్ వద్దకు వెళ్లి నిబంధనల ప్రకారం తనిఖీ చేపట్టింది. దాంతో, రాహుల్ తన బాడీగార్డులతో కలిసి అక్కడ్నించి దూరంగా వెళ్లారు.

పార్టీ నేతలతో మాట్లాడుతూ కనిపించారు.

ఈ క్రమంలో అధికారులు రాహుల్ గాంధీ బ్యాగ్ ను నిశితంగా సోదా చేశారు. తనిఖీల అనంతరం రాహుల్ ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు.

## ఇది మహారాష్ట్రానా, లేక ఏపీనా..!

## షోలాపూర్‌లో పవన్‌కు బ్రహ్మరథం

నవంబరు 20న మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు

ఎన్డీయే అభ్యర్థుల తరఫున పవన్ ప్రచారం

నేడు పలు ప్రాంతాల్లో సభలు, రోడ్ షోలకు హాజరు

షోలాపూర్ లో పవన్ కు అపూర్వ స్వాగతం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో ఇవాళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలిసిందే. ఎన్డీయే అసెంబ్లీ అభ్యర్థుల తరఫున సభలు, రోడ్ షోలకు పవన్ హాజరవుతున్నారు. డెగ్లూర్, నాందేడ్ వంటి ప్రాంతాల్లో పవన్ సభలకు విశేష స్పందన లభించింది.

ముఖ్యంగా, షోలాపూర్ నగరంలో పవన్ రోడ్ షోకు మహారాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారు. షోలాపూర్ లో అడుగుపెట్టిన జనసేనానికి అపూర్వ స్వాగతం లభించడం చూస్తే... అది మహారాష్ట్రనా, లేక ఏపీనా అనిపించింది.

-మిగతా2లో

## కిషన్ రెడ్డిపై పొన్నం ప్రభాకర్ సంచలన ఆరోపణలు

కేసీఆర్ సూచనతోనే కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యాడని తీవ్రవ్యాఖ్య

కలెక్టర్ మీద దాడిని సమర్థించడమేమిటని ఆగ్రహం

మూసీ వద్ద రేపు నిద్రలేచాక నిజాలు చెప్పాలన్న మంత్రి

## చంద్రబాబు సోదరుడి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

తీవ్ర అనారోగ్యంతో ఏఐజీ ఆసుపత్రిలో చేరిన రామ్మూర్తినాయుడు

గుండెపోటుకు గురైన వైనం

తాము చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్న ఏఐజీ ఆసుపత్రి వర్గాలు

రామ్మూర్తినాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రేవంత్ రెడ్డి

## జగన్ ఉన్నంత కాలం ఏపీ నాశనం అవుతుంది

కాంట్రాక్టర్ల జీవితాలను జగన్ నాశనం చేశారన్న విష్ణురాజు

2019-24 మధ్య కాలంలో రాక్షస పాలన కొనసాగిందని విమర్శ

తాను ఐదు సార్లు హార్ట్ ఎటాక్ వచ్చి బతికానని వెల్లడి

వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలపై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ... ఈ భూమి మీద జగన్ ఉన్నంత కాలం ఏపీ నాశనం అవుతుందని అన్నారు. కాంట్రాక్టర్ల జీవితాలను జగన్ సర్వనాశనం చేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో చేసిన పనులకు డబ్బులు రాక, చేసిన అప్పులకు బ్యాంకుల ఒత్తిడి తట్టుకోలేక 43 మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారని విష్ణుకుమార్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. తాను 1983 నుంచి కాంట్రాక్టులు చేస్తున్నానని... కానీ దుర్మార్గమైన, రాక్షస జగన్ ప్రభుత్వం వద్ద మాత్రం పనులు చేయలేదని అన్నారు. కాంట్రాక్టర్లకు జగన్ పెట్టిన బాధలకు... తానైతే పది సార్లు ఆత్మహత్యలు చేసుకోవాలని చెప్పారు. జగన్ అసెంబ్లీకి ఎప్పుడు వస్తాడా? అని ఎదురు చూస్తున్నానని... ఆయనను అసెంబ్లీకి పిలిపించాలని అన్నారు. 2019-24 మధ్య కాలంలో రాక్షస పాలన కొనసాగిందని మండిపడ్డారు.

## కేసీఆర్ ను ఫినిష్ చేస్తానని రేవంత్ అంటున్నారు: కేటీఆర్

కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదన్న కేటీఆర్

రేవంత్ మాదిరే ఎంతో మంది ప్రగల్భాలు పలికారని ఎద్దేవా

కేసీఆర్ ను ఫినిష్ చేస్తామన్నవారే ఫినిష్ అయిపోయారని వ్యాఖ్య

## హైదరాబాదులో నటి కస్తూరి అరెస్ట్

ఇటీవల తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కస్తూరి

తమిళనాడులో కస్తూరిపై కేసులు నమోదు

ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

పరారీలో కస్తూరి

చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రత్యేక పోలీసు బృందం

2లో

# ఇది మహారాష్ట్రనా, లేక ఏపీనా!.. షోలాపూర్ లో పవన్ కు బ్రహ్మరథం

డీజే పాటలు, బ్యాండ్ కోలాహలం నడుమ అట్టహాసంగా పవన్ రోడ్ షో సాగింది. రోడ్డు పక్కన ఇళ్లలోని వారు కూడా పవన్ పై పూలు చల్లుతూ స్వాగతం పలికారు. పవన్ అందరికీ అభివాదం చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

## 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాం: చంద్రబాబు

ప్రధాని మోదీ తమ నాయకుడని, ఆయన నాయకత్వంలో తామంతా ముందుకు సాగుతామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

గత నెలలో హర్యానా సీఎం ప్రమాణస్వీకారం జరిగిన తర్వాత ఎన్డీయే కూటమి సీఎంలతో మోదీ భేటీ అయ్యారని... ఆ సమావేశం నాలుగు గంటల సేపు కొనసాగిందని చంద్రబాబు తెలిపారు. 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం కావాలని ఆ సమావేశంలో మోదీ అందరి అభిప్రాయాలను తీసుకున్నారని చెప్పారు. ఏపీలో 2029 ఎన్నికల కోసం తాము ఇప్పటి నుంచే సమాయత్తమవుతున్నామని తెలిపారు.

గత వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, వ్యతిరేకత వచ్చిందని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ టీడీపీ, జనసేన, బీజేపీలను కలిపారని చెప్పారు. దాని ఫలితాన్ని ఎన్నికల్లో మనం చూశామని అన్నారు. ఏపీ ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని తాము ముందుగానే ఊహించామని చెప్పారు. కూటమిలో ఎలాంటి సమస్యలు లేవని... అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతామని అన్నారు. కూటమి సుదీర్ఘకాలం పాటు కొనసాగుతుందని చెప్పారు.

సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని... మహిళలను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. అలాంటి వారిని ఉపేక్షించకూడదని అన్నారు.

## హైదరాబాదులో నటి కస్తూరి అరెస్ట్

తమిళనాడులో స్థిరపడిన తెలుగు ప్రజలపై తీవ్ర విమర్శలు చేసిన సినీ నటి కస్తూరిని చెన్నై పోలీసులు నేడు హైదరాబాదులో అరెస్ట్ చేశారు. 300 ఏళ్ల కిందట తమిళనాడు రాజుల అంతఃపురాల్లో స్త్రీలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు ప్రజలు ఇప్పుడు తమదే తమిళ జాతి అని చెప్పుకుంటున్నారని కస్తూరి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దాంతో కస్తూరిపై తమిళనాడులో పలు చోట్ల కేసులు నమోదయ్యాయి.

కస్తూరి క్షమాపణలు చెప్పినప్పటికీ తమిళనాడులో స్థిరపడిన తెలుగువారిలో ఆగ్రహజ్వాలలు చల్లారలేదు. అటు, కస్తూరి ముందస్తు బెయిల్ పిటిషన్ ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది.

ఈ నేపథ్యంలో, పరారీలో ఉన్న కస్తూరిని హైదరాబాదులోని నార్సింగిలో చెన్నై ఎగ్మోర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ ఆమె కోసం చెన్నై నుంచి ప్రత్యేక పోలీసు బృందం హైదరాబాద్ వచ్చింది. కస్తూరిని అరెస్ట్ చేసిన అనంతరం ఆమెను చెన్నై తరలిస్తున్నారు.

## కేసీఆర్ ను ఫినిష్ చేస్తానని రేవంత్ అంటున్నారు: కేటీఆర్

కేసీఆర్ ను, బీఆర్ఎస్ ను ఫినిష్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని... కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ మాదిరే గత 24 ఏళ్లలో ఎంతో మంది ప్రగల్భాలు పలికారని, పిచ్చి ప్రేలాపనలు చేశారని... కేసీఆర్ ను ఫినిష్ చేస్తామన్నవారే ఫినిష్ అయిపోయారని చెప్పారు. చరిత్రలోకి తొంగిచూడాలని రేవంత్ కు హితవు పలికారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు ఈరోజు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది మాత్రమే ఉన్నారని... ఈనాడు లక్షలాది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి కులంగా, సంక్షేమం మతంగా, అందరినీ కలుపుకునిపోయి పాలన కొనసాగిందని చెప్పారు. అన్ని రంగాల్లో దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ నిలిచిందని అన్నారు. పదేళ్ల పాటు కేసీఆర్ పాలన అద్భుతంగా కొనసాగిందని చెప్పారు.

అధికారం, పదవులు శాశ్వతం కాదని... ప్రజల గుండెల్లో సంపాదించుకున్న స్థానం శాశ్వతంగా ఉంటుందని కేటీఆర్ అన్నారు. ఆ శాశ్వత స్థానం కేసీఆర్ కు మాత్రమే సొంతమని చెప్పారు. పదవుల కోసం కొందరు ఎమ్మెల్యేలు వెళ్లిపోయినా... పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు.

# కాంగ్రెస్‌లో కౌన్ బనేగా ఎమ్మెల్సీ?

**మార్చిలో మండలిలో భారీగా స్థానాలు ఖాళీ..**

పార్టీ పదవి అయినా.. ప్రభుత్వంలో పదవులు అయినా.. కాంగ్రెస్‌లో సీటు ఫైట్ క్రియేట్ చేసే ఇంట్రస్ట్ అంతా ఇంతా కాదు. వచ్చే ఏడాది మార్చిలో.. శాసనమండలిలో భారీగా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కాబోతున్నాయ్. దీంతో పదవుల యుద్ధం ఇంకెంత ఆసక్తి రేపుతుందో అనే చర్చ%% రాజకీయవర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. మార్చి నుంచి మే వరకు మొత్తం 9 స్థానాలు ఖాళీ కాబోతున్నాయ్. వీటిలో రెండు టీచర్స్ కోటాలో.. ఒకటి గ్రాడ్యుయేట్ కోటాలో.. మరొకటి హైదరాబాద్ లోకల్ బాడీలో ఖాళీ అవుతుంది. మిగతా ఐదు స్థానాలు ఎమ్మెల్యే కోటాలో ఖాళీ కాబోతున్నాయ్. టీచర్స్ కోటాలోని రెండు స్థానాలను పక్కన పెడితే%% మిగతావన్నీ పొలిటికల్‌గా పోటీ చేయాల్సిందే. మిగతా ఏడు సీట్ల కోసం కాంగ్రెస్‌లో ఇప్పుడు రసవత్తరమైన పోటీ కనిపిస్తోంది.

**ఒక సీటు అద్దంకి దయాకర్‌కు ఫిక్స్!**

ఎమ్మెల్యే కోటాలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయ్. వీటిలో ఒక స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించాల్సి ఉంది. ఇక ఎమ్మెల్యేల సంఖ్యాబలంతో.. ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ఒక సీటు దక్కబోతోంది. మిగిలిన మూడు స్థానాల కోసం భారీ పోటీ కనిపిస్తోంది. ఇందులో ఒక సీటు.. అద్దంకి దయాకర్‌కు ఫిక్స్ అయింది. అసెంబ్లీతో పాటు గతంలో ఓసారి ఎమ్మెల్సీ స్థానం అద్దంకికి మిస్ అయింది. దీంతో ఈ దఫా.. కచ్చితంగా అద్దంకిని మండలికి పంపించడం ఖాయం. ఇక మిగిలినవి రెండు స్థానాలు. వీటి కోసం ఆరుగురు నేతలు తీవ్రంగా పోటీ పడుతున్నారు.

ఎమ్మెల్సీగా మాజీ కానున్న జీవన్‌రెడ్డి.. ఓ స్థానం కోసం భారీ ప్రయత్నాలు చేస్తున్నారు. జగిత్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్.. బీఆర్ఎస్ వదిలి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో సీనియర్ నేతగా తనకు ప్రయారిటీ ఇవ్వాలని పార్టీ అధిష్టానానికి జీవన్ రెడ్డి విన్నపాలు పెట్టుకుంటున్నారు. ఇక మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేసిన నీలం మధుతో పాటు.. కొల్లాపూర్ అసెంబ్లీ స్థానం టికెట్ త్యాగం చేసిన జగదీశ్వరరావు కూడా ఎమ్మెల్సీ స్థానం కోసం గట్టి పట్టు పడుతున్నారు. కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినా తీసుకోని జగదీశ్వరరావు.. తనకు ఎమ్మెల్సీ పదవి కావాల్సిందేనని అంటున్నారని తెలుస్తోంది.

**సంపత్‌కుమార్, చరణ్ కౌశిక్, హరివర్ధన్ రెడ్డి ప్రయత్నాలు..**

ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్.. ఎమ్మెల్సీ చాన్స్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో అతిపెద్ద మాదిగ సామాజికవర్గం నుంచి తనకు ఛాన్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఇక పార్టీ అధికార ప్రతినిధి చరణ్ కౌశిక్ యాదవ్ కూడా గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ మంత్రివర్గంలో కురుమ, యాదవ సామాజికవర్గం నుంచి ఒకరికి కూడా చాన్స్ దక్కలేదు. దీంతో ఎమ్మెల్సీగా యాదవ సామాజికవర్గానికి చాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కోసం భారీగా ఆశలు పెట్టుకున్నారు. ఐతే త్వరలో మంచి అవకాశాలు కల్పిస్తామని ఆ టైమ్‌లో కూల్ చేసింది పార్టీ అధిష్టానం. దీంతో ఇప్పుడు ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పించాలని హైకమాండ్ దగ్గర విన్నపాలు వినిపిస్తున్నారు. సో.. కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ స్థానం కోసం జరుగుతున్న ఫైట్.. రసవత్తరంగా మారుతోంది. జాక్‌పాట్ కొట్టేది ఎవరు.. లక్కీ చాన్స్ దక్కేది ఎవరికి అన్నది ఇంట్రస్టింగ్‌గా మారింది.

# ప్రభుత్వాలు మారినా అదే పోలీసు క్రౌర్యం!

గత ప్రభుత్వ పాలకుల హయాంలో పోలీసు శాఖ ప్రజాకంటకంగా మారిపోయింది. అందుకే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ పోలీసు శాఖను స్వయంగా తన ఆధీనంలో ఉంచుకున్నారని ప్రజలు భావించారు. కాని క్షేత్రస్థాయిలో ఈ పది నెలల కాలంలో పోలీసుల పనితీరు వీసమెత్తు మారలేదు. ఎవరు మారినా, ఏది మారినా పోలీసు వ్యవస్థ మాత్రం మారదని ఈ పది నెలల కాలంలో క్షేత్రస్థాయిలో వరుసగా జరుగుతున్న ఘటనలు తేటతెల్లం చేస్తున్నాయి.

ఈ ఏడాది అక్టోబర్ 13న నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల కేంద్రంలో ముగ్గురు యువకులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి శిరోముండనం చేయించి పంపారు. చట్టాలను బేఖాతరు చేసి, సంపన్నులను సంతుష్టపరచేందుకు అమాయకులను అవమానపరచిన లింగాల పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్‌కు అందుకు దండన ఏమిటో తెలుసా%-% కేవలం అక్కడి నుంచి హెడ్ క్వార్టర్‌కు అనుసంధానించడం! ఆయన చేసిన అనాగరిక శిరోముండన నేరానికి ఈ బదిలీ చర్య సరిపోతుందా!

అక్టోబరు 13న లింగాలకు చెందిన వినీత్ (20), అఖిల్ (18), నిఖిల్ (18) బైక్‌పై పెట్రోలు బంకుకు వెళ్ళి రూ.20 పెట్రోల్ పోయాలని బంక్ ఆపరేటర్‌ను కోరారు. ఆపరేటర్ హేళన చేస్తూ పెట్రోలు పోయనన్నాడు. ఆ తర్వాత వచ్చిన బైక్‌లో పెట్రోలు పోశాడు. ఈ నిర్లక్ష్య ధోరణి ఘర్షణకు దారితీసింది. పెట్రోల్ బంక్ ఆపరేటర్ యువకులను బూతులు తిట్టాడు. యువకులు ఆపరేటర్‌పై చేయి చేసుకున్నారు. రంగప్రవేశం చేసిన పోలీసులు యువకులను వారి ఇళ్ళ నుంచి అక్టోబర్ 13న పట్టుకుపోయారు. నిందితులకు 41ఎ ప్రకారం నోటీసులు ఇచ్చి పిలవాలనే జ్ఞానం పోలీసులకు ఉన్నా ఇలా ఎందుకు వ్యవహరించారు? ఎందుకంటే నిందితులు సామాజికంగా కింది కులాలకు చెందినవారు కాబట్టి, ఆ పెట్రోలు బంకు సంపన్న వర్గాలకు చెందినది కాబట్టి. 'నా పెట్రోలు బంకు ఉద్యోగిపైన కింద కులాలకు చెందిన యువకులు చేయి చేసుకునే ధైర్యం చేస్తారా' అని దీన్ని పరువుకు సంబంధించిన విషయంగా భావించిన యజమాని పోలీసులను ఉసిగొల్పాడు. అఖిల్ కుటుంబం షెడ్యూల్డు తెగల ఎరుకల జాతికి చెందినది. నిఖిల్, వినీత్ కుటుంబాలు కొన్నేళ్ళ క్రితం ఇక్కడికి వలస వచ్చి ఎరుకల కులంతో వివాహ సంబంధాలు ఏర్పర్చుకొని షెడ్యూల్డు తెగలుగా మారిపోయారు. కింది కులాలంటే పోలీసులకు లెక్కలేనితనం ఎక్కువ.

యువకులు ముగ్గురిని మూడు రోజులు స్టేషన్‌లో నిర్బంధించారు. కేవలం రాత్రిపూట మాత్రమే ఇంటికి పంపించేవారు. ఈ మూడు రోజుల నిర్బంధం వారిని మరింత అవమానానికి గురి చేసింది. అయినా సరే ముగ్గురూ వెళ్ళి పెట్రోల్ బంకు ఉద్యోగికి క్షమాపణలు చెప్పుకున్నారు. దీంతోనైనా పోలీసులు తగ్గలేదు. మూడు రోజులు నిర్బంధించి వారిచేత స్టేషన్‌లో వారు ఎన్నడూ చేయని వివిధ రకాల పనులు చేయించారు. ప్రత్యేకంగా తెప్పించిన రబ్బరు బెల్టుతో విపరీతంగా చితకబాదారు. అన్నం పెట్టక అర్ధాకలితో అలమటింపజేశారు. చివరికి మూడవ రోజు స్టేషన్‌కు మంగలిని పిలిపించి ముగ్గురికీ గుండు గీయించారు. అప్పుడు గాని పోలీసుల ఆకలి చల్లారలేదు.

నిందితులను 24 గంటలకు మించి పోలీసు స్టేషన్‌లో నిర్బంధించరాదని, దెబ్బలు కొట్టరాదని, చిత్రహింసలకు గురిచేయరాదని, థర్డ్ డిగ్రీ ప్రయోగించరాదని పౌర హక్కుల సంఘం ప్రశ్నించినప్పుడల్లా పోలీసులు చెబుతున్న సమాధానం "రెండు అంటిస్తే తప్ప నేరం ఒప్పుకోరని!" ఇది ఏ కాలం నాటి న్యాయం!

లింగాల సమాజానికి ముఖం చూపలేక, అవమానం భరించలేక అఖిల్, నిఖిల్ హైదరాబాద్‌కు పారిపోయారు. వినీత్ అవమానం తట్టుకోలేక ఈ ప్రపంచం నుంచే నిష్క్రమించాలనుకున్నాడు. ఈ నిర్ణయం తీసుకోవడానికి మూడు రోజులు మానసిక క్షోభను అనుభవించాడు. చివరికి అక్టోబర్ 18న గదిలోనే ఉరి వేసుకున్నాడు. శబ్దం విన్న తల్లిదండ్రులు తలుపులు బద్దలు కొట్టి ఉరితాడుకు వేళాడుతున్న వినీత్‌ను కిందికి దించి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ముక్కులోంచి రక్తం వచ్చింది. మెడ వెనక ఎముక విరిగింది. వినీత్ తల్లి 'నా కొడుకు చనిపోతే లింగాల సబ్ - ఇన్‌స్పెక్టర్ బాధ్యత వహించాలి' అని మీడియాతో మాట్లాడింది. మొత్తానికి నాగర్‌కర్నూలు డాక్టర్లు వినీత్‌ను బ్రతికించగలిగారు. ఈలోగా సదరు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను వనపర్తి హెడ్‌క్వార్టర్‌కు బదలాయించారు. అయినా గానీ వినీత్ తల్లిదండ్రులను కలిసి నయానా భయానా దారిలోకి తెచ్చుకుని, 'నా కొడుకు ఎస్ఐ వేధింపులతో ఆత్మహత్య ప్రయత్నం చేసుకోలేదు. ఆత్మహత్య ప్రయత్నానికి తామే కారణం' అని మీడియాకు చెప్పించాడు. అదే విషయం పౌరహక్కుల సంఘానికి కూడా చెప్పారు. అయితే వినీత్ మాత్రం పోలీసులు చేసిన అవమానం వల్లనే ఆత్మహత్యా ప్రయత్నం చేశానని నిర్భయంగా వెల్లడించాడు. నేను ఈ ఊరిలో ఉండలేను, హైదరాబాద్ వెళ్ళిపోయి డిగ్రీ పూర్తి చేస్తానని ఆ మార్గం చూపించడని పౌరహక్కుల సంఘాన్ని ప్రాధేయపడ్డాడు. వినీత్‌ను బతికించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎస్ఐని కఠినంగా శిక్షించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపైన ఉంది. సామాజికంగా, ఆర్థికంగా, బలహీనులైనవారిని కాటేయడానికి కాచుకుని కూర్చున్న సర్పాల్లా ప్రవర్తిస్తున్నారు పోలీసులు. వీరి కోరలు పీకాల్సింది అయితే ప్రభుత్వాలు, కాకపోతే ప్రజలే. గుండు కొట్టించే, మూత్రాలు తాగించే సంస్కృతి నుంచి పోలీసులు భయటపడాలి.

తెలంగాణలో పోలీసు శాఖ ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్నప్పటికిని సవాళ్ళు ఎదురౌతూనే వున్నాయి. తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం కొలువైన మూడు రోజులకే నల్గొండ జిల్లా పాలెం తాండ గిరిజన తెగకు చెందిన నేనావత్ సూర్యనాయక్‌ను భూవివాదం కేసులో చింతపల్లి పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చి కొట్టి చంపారు. పౌరహక్కుల సంఘం సీసీ టీవీ ఫుటేజ్ చూపించమని నిలదీస్తే అవి పనిచేయక చాలా కాలం అయిందన్నారు.

2024 ఆగస్టు 30న రాత్రి 8:30 గంటలకు షాద్‌నగర్ పోలీసులు ఇండ్లల్లో పని చేసుకొని బ్రతికే దళిత కులానికి చెందిన సునీతను పట్టుకుపోయి రాత్రి 2 గంటల వరకు చిత్రహింసలకు గురి చేశారు. బంగారం దొంగతనం కేసు ఒప్పుకొమ్మని చితకబాదారు. రక్తస్రావం జరిగి సునీత విలవిలా కొట్టుకుంది. ఒక దళిత మహిళను ఇలా మగ పోలీసులు రాత్రిపూట హింసించి పైశాచిక ఆనందం పొందారు. 2024 అక్టోబరు 11న గద్వాల జిల్లా బిజ్వారం గ్రామానికి చెందిన పనిపిల్ల రాజేశ్వరి (16)ని మల్దకల్ పోలీసులు అరెస్టు చేసి పట్టుకపోతే అవమానాన్ని భరించలేక మరుసటి రోజు పురుగుల మందు తాగి చనిపోయింది.

పోలీసులు మైనర్ బాలబాలికల పట్ల ఎంత సున్నితంగా వ్యవహరించాలో తెలుసుకోలేకపోతున్నారు. అందరి పట్ల ఒకే దండన నీతిని అనుసరిస్తున్నారు. ఇలాంటి ఘటనలను నిలువరించాలంటే ప్రజలు చైతన్యం పెంచుకొని హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం చేయాలి. రాజ్యాంగం 21వ అధికరణ ద్వారా సంక్రమించిన గౌరవప్రదంగా జీవించే హక్కు కోసం ఉద్యమించాలి.

# ఉరుకులు.. పరుగులు

### జలవనరుల శాఖలో పనుల జోష్.. ఆపై నిధులు
### ఆర్‌అండ్‌బీలో గోతులు పూడాయి.. విద్య, వైద్య రంగాల్లో భారీ కదలిక
### కూటమి ప్రభుత్వం రాకతో ఎక్కడికక్కడ సమీక్షలు.. నిర్ణయాలు

పోలవరం ప్రాజెక్టు పనులు ఇప్పుడిప్పుడే ఆరంభమై ఊపం దుకుంటున్నాయి. చింతలపూడి ఎత్తిపోతల పథకం మొదటి దశకు నిధులొచ్చాయి. అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసేందుకు సన్నాహాలు. గోతుల రోడ్లకు నిధులు ఇచ్చి మోక్షం. ధాన్యం సేకరణలో గత అనుభవాలకు తెరదింపి తక్షణ పరి ష్కారానికి మార్గం సుగమం. మూలన పడి సాగు నీటిసంఘాలకు మళ్లీ జీవం. నిరుద్యోగు లకు ధైర్యం నూరిపోసేలా ఎక్కడికక్కడ శిక్షణ. వయో వృద్ధులకు ఆర్టీసీలో 25 శాతం రాయితీ కల్పిస్తూ కీలక ఆదేశాలు.. ఇలా ఒకటే మిటి ఇన్నాళ్లు మూలనపడ్డ వాటన్నింటికి నిర్వీర్యం స్థానంలో ఉత్తేజం నెలకుంటోంది.

ప్రభుత్వ శాఖల్లో గడిచిన ఐదేళ్లు నిర్వేదం, చేతినిండా పనిలేనితనం. రాజకీయ ప్రేరేపిత కుట్రలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారు. ఒక్కొ వ్యవస్థ తెరమరుగవుతూ వచ్చింది. ఉద్యోగులు, అధికారులదే ఇష్టారాజ్యం. సర్పంచి దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకూ చేష్టలూడిగి నిర్వేదమైన చేదు అనుభవాలవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు గడిచే లోపు మూలనపడ్డ వ్యవస్థలను గాడిన పెడుతున్నారు. మద్యం విక్రయాల్లో నానాయాగీ చేసి పైపైకి నిషేధం అంటూ గడిచి ఐదేళ్లు జగన్ సర్కారు ప్రజలను ఏమార్చింది. ఇప్పుడు వాటి స్థానంలో నూతన మద్యం విధానం అమల్లోకి తేవడమే కాకుండా నాణ్యమైన మద్యం అందు బాటులోకి తెచ్చారు.

**చింతలపూడి ఎత్తిపోతలకు కదలిక**

లక్షలాది ఎకరాలకు సాగునీరు, 25 గ్రామాలకు తాగునీరు అందించే చింతలపూడి ఎత్తిపోతల తొలి దశను 2026 నాటికే అధిగమించేందుకు వీలుగా కార్యాచరణ రూపొందించారు. దీనికి తగ్గట్టుగానే తాజాగా బడ్జెట్‌లోనూ కేటాయింపులు చేశారు. పెండింగ్ బిల్లులు అన్నింటికి నిధులు సమకూర్చారు. ఈ ఎత్తిపోతల కింద అక్కడక్కడ భూసేకరణ అడ్డంకిగా మారిన పరిస్థితుల్లో దానిని పరిష్కరించేం దుకు జిల్లా అధికారులు రంగంలోకి దిగి రైతులతో సంప్రదింపులు చేస్తు న్నారు. ఇంకోవైపు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఉమ్మడి పశ్చిమ వాసి కావడతో ఈ ప్రాంతంలో జలవనరులకు ఎలాం టి లోటు లేకుండా నిర్దిష్ట ప్రణాళికలను ఆయనే పర్యవేక్షిస్తుండడంతో జలవనరుల విభాగంలో ఇప్పుడు ఫైళ్లు కదులుతున్నాయి. గతంలో నీరు%-% చెట్టు పథకం కింద చేసిన పనులకు ఈ మధ్యనే రూ.20 కోట్లకు పైగా బకాయిలను రాష్ట్ర ప్రభు త్వం విడుదల చేసింది. ఎప్పుడో నీరస పడిన తాగునీటి సంఘాలకు మళ్లీ ఎన్నికల రూపంలో జీవం పోస్తున్నారు.

**ప్రభుత్వ శాఖలకు పని..**

ఇప్పుడు ప్రభుత్వ శాఖల్లో వున్న నిశ్శబ్దాన్ని క్రమేపీ తొలగిస్తున్నారు. ఆర్‌అండ్‌బీ శాఖలో గడచిన ఐదేళ్లు అరకొర పనులు తప్ప నిధులు కేటా యింపులు లేవు. కూటమి ప్రభుత్వం జిల్లాలోని ఆర్‌అండ్‌బీ రహదారులకు తాత్కాలిక మర మ్మతులకు రూ.70 కోట్లు, శాశ్వత మరమ్మతు లకు రూ. 120 కోట్లు కేటాయించడంతో రోడ్ల మరమ్మతు పనులు పుంజుకున్నాయి. సంక్రాంతి పండుగ లక్ష్యంగా పూర్తి చేయాలని అధికారులు కార్యాచరణ చేస్తున్నారు. పంచాయతీరాజ్ విభా గంలో గడిచిన కొన్నేళ్ల క్రితం నిలిచిపోయిన పనులన్నింటిని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గాడిపెట్టారు. పంచాయతీరాజ్ రోడ్లకు మోక్షం వచ్చింది. పల్లెల్లో ఉపాధి హామీ పనుల కింద రోడ్ల మరమ్మతులకు పని దొరికింది. ఇంటింటికి కుళాయి పథకం వేగవంతం చేశారు. ఈ వేసవి నాటికే ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యాలను అధిగమించా లని ప్రయత్నిస్తున్నారు. రెవెన్యూశాఖలో వున్న నిర్వేదాన్ని ఈ ఐదు నెలల వ్యవధిలోనే పార ద్రోలారు. రెవెన్యూ పరంగా కీలకంగా వ్యవహరించడానికి వీలుగా ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. రేషన్ సరుకులు పంపిణీలోనూ ఒడిదుడుకులను తొలగించారు. సూపర్ సిక్స్ కింద ఏడాదికి మూడు సిలిండర్ల పథకం దాదాపు సక్సెస్ అయింది. ధాన్యం సేక రణలో 48 గంటల్లోనే ధాన్యం సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మధ్యలో నిలిచిన గృహాలను పూర్తి చేసేలా అడుగులు వేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 53 వేల ఇళ్లను పూర్తి చేసే ఏర్పాట్లలో వున్నారు. విద్య, వైద్య రంగాల్లో ఆయా శాఖాధిపతులు నిత్య సమీక్షలతో ప్రగతిని సాధించే దిశగా పరుగులు పెడుతున్నారు. దీంతో కొత్త ప్రభుత్వం సరికొత్త మార్పు కన్పిస్తోందన్న భావన అన్ని వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## ఘనంగా ప్రారంభమైన కనోయింగ్ కయాకింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల జిల్లా కనోయింగ్ కయాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్వంలో రాష్ట్ర స్థాయి అసోసియేషన్ సహకారంతో నంద్యాల చిన్న చెరువు నందు రాష్ట్ర స్థాయి కనోయింగ్ కయాకింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల నుండి సుమారు 130 మంది క్రీడాకారులు ఈ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, రామకృష్ణ విద్యాసంస్థలు అదినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, ఐఎంఎ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ డా. మధుసూదన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఈ పోటీలు నంద్యాలలో జరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను అభినందించారు. ఈ క్రీడను నంద్యాలలో ఏర్పాటు చేసినందుకు అభినందిస్తూ, క్రీడా మంత్రికి తమ తరఫున వినతిపత్రం అందజేస్తామన్నారు. ఎఎస్పీ యుగంధర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను క్రీడలపై మక్కువ పెరిగేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ పోటీలు అదివారంతో ముగియబోతున్నాయని నంద్యాల జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ మెహమ్మద్ రఫి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అపర్ణ తెలిపారు.

## ఆత్మకూరులో చెంచుల స్పందన అర్జీల స్వీకరణ,

**ఆత్మకూరు నవంబర్16 పల్లె వెలుగు న్యూస్** ప్రజాసమస్యలుపరిష్కరించేందుకు నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని చెంచుల సౌకర్యార్థం ఆత్మకూరులోని ఐటీడీఏ ఉప కార్యాలయంలో అర్జీలు స్వీకరించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ కేజీ నాయక్ తెలిపారు,స్పందనను శ్రీశైలం జిల్లా కేంద్రం నంద్యాలలో కాకుండా చెంచులను దృష్టిలో ఉంచుకొని ఆత్మకూరులోని ఎంపీడీవో కార్యాలయంలో ఆవరణంలోని ఐటిడిఏ ఉపకార్యాలయంలో నిర్వహించడంజరుగుతుందన్నారు, ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల గిరిజన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులుఈవిషయాన్ని గూడేలలోని చెంచులకు తెలియజేయాలని కోరారు, సమస్యల పరిష్కారం కోసం చెంచులు శ్రీశైలంలోనిర్వహించే స్పందనకు వచ్చి అర్జీలు సమర్పించే వారిని చెంచుల సౌకర్యార్థం 18వ తేదీ సోమవారం ఆత్మకూరులో ఎంపీడీవో కార్యాలయంలోని ఐటీడీఏ ఉపకారయాలంలో నిర్వహించడం జరుగుతుందని దీన్నిప్రతిఒక్కరుసద్వినియోగం చేసుకోవాలని కోరారు,

## స్మశానంలో గుంతలు తీసే బేగరీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించా

**పాములపాడు నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** –పాములపాడులోని, ఎంపీడీవో కార్యాలయం దగ్గర గ్రామ పంచాయతి కార్యదర్శి నాగశేషులు కి స్మశానంలో గుంతలు తీసే బేగరీల సమస్యల పరిష్కారం చేయాలని కేవిపిఎస్ జిల్లా నాయకుడు మేకల.రాజు ఆధ్వర్యంలో బేగరులు కలబండి.నాగన్న, బేకరీ నాగన్న తదితరులు అర్జీ సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకుడు రాజు మాట్లాడుతూ మా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పాములపాడు పంచాయతి కార్యదర్శి నాగశేషులు కు వివరిస్తూ కొన్ని వందల సంవత్సరాల నుంచి మేము పనిచేస్తున్న మాకు, ఎటువంటి గుర్తింపు లేదని, మాకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు.గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశానములలో గుంతలు తీసి పూడ్చడం, వారి వారి సాంప్రదాయాన్ని బట్టి చితి దహన సంస్కారాలు కూడా చేయడం జరుగుతున్నదన్నారు. గ్రామంలో ఏదైనా పశువు చనిపోతే కూడా వాటిని తీసుకుపోయి దహన సంస్కారాలు చేయడం జరుగుతుందన్నారు. కానీ మేము చేసే పనికి ఎటువంటి గుర్తింపు లేదు కాబట్టి, ఇప్పటికైనా ప్రభుత్వము మేము చేసే పనికి, మాకు గుర్తింపు ఇవ్వాలని డీమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ మండల నాయకులు

కలబండి.బేగరి.ఈశ్వరయ్య, ఇతర నాయకులు ఆవులయ్య, వెంకటేశ్వర్లు, నాగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి. ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం వేడుక.

**నందికొట్కూర్ నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** పజలను చైతన్య పరచడంలోనూ , ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైనదని అలాంటి రంగంలో రాణిస్తూ ఎన్నో వ్యయ ప్రయాసలకు గురవుతున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని పాత్రికేయులు కోరారు. శనివారం పట్టణంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ పాత్రికేయుల ఆధ్వర్యంలో స్థానిక మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జాతీయ పత్రిక దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పాత్రికేయులు ఒకరినొకరు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న దురాగతాలను ఎండగడుతూ, అవినీతి అక్రమాలను వెలికి తీసి, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులు ఎంతో కృషి చేస్తున్నారన్న విషయాన్ని తెలియజేశారు. మీడియా రంగంలో రాణిస్తున్న అర్హత కలిగిన పాత్రికేయులు అందరికీ ఇంటి స్థలాలు మరియు అక్రిడేషన్స్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. పాత్రికేయులు తమ విధి నిర్వహణలో ఎన్నో దాడులకు గురవుతున్నారని , విలేకరులపై జరిగే దాడులను అరికట్టాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సాక్షి నాగేష్,దిశ పగడం జయరాజు, నంది దినపత్రిక పగడం గోపి, టెన్ టీవీ జలీల్, ఆంధ్రప్రభ స్వామన్న, విశాలాంధ్ర ఆంజనేయులు,ఈనాడు శీను, కందనవోలు స్వామన్న,దేశ పోరాటం దక్కజములయ్య, ప్రభా న్యూస్ ఖలీల్, ఉత్తేజిత ఉశేనాలం, ప్రజా ప్రతిభ అబ్దుల్లా ,దీక్ష ప్రభ రహమతుల్లా , మనం మారెన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి

### రాయలసీమ సాగునీటి రంగానికి బడ్జెట్ లో 42 శాతం నిధులు కేటాయించాలి.

### శ్రీబాగ్ ఒప్పందంలోని రాయలసీమ హక్కులను పాలకులు గౌరవించాలి..

### రాయలసీమ హక్కుల దినోత్సవం సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి డిమాండ్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16 . పల్లె వెలుగు న్యూస్** ):రాయలసీమ హక్కుల పత్రమైన శ్రీబాగ్ ఒడంబడిక జరిగి సరిగ్గా 87 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఒప్పంద పత్రంలోని కీలక అంశాలైన కృష్ణా, తుంగభద్ర నదీ జలాలలో ప్రథమ ప్రాధాన్యత, పాలనా వికేంద్రీకరణలో భాగంగా రాజధాని, హైకోర్టులాంటి హామీలను నేటికీ ఏర్పాటు చేయకపోవడం పట్ల రాయలసీమ సాగునీటి రంగంతో పాటు అన్ని రంగాలలో వెనుకబడటమే గాకుండా పాలనా వికేంద్రీకరణలో కూడా రాయలసీమ ప్రాంతం వివక్షతకు గురవుతోందని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు ప్రజల పట్ల వివక్షతకు వ్యతిరేకంగానే ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఉద్యమం ప్రారంభమైనదనీ, రాయలసీమకు తెలుగు రాష్ట్రంలో పాలన, అభివృద్ధి, వికేంద్రీకరణలో ప్రాధాన్యత హామీ శ్రీబాగ్ ఒడంబడిక ద్వారా కల్పించడం వలననే తెలుగు రాష్ట్ర ఏర్పాటుకు సహకారం అందించారని ఆయన గుర్తు చేసారు.

రాయలసీమకు హక్కులను కల్పిస్తూ "శ్రీ బాగ్ ఒడంబడిక" నవంబర్ 16, 1937 న రూపొందించిన సందర్భంగా లాయర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం నంద్యాల పట్టణంలోని భగీరథ సమావేశ మందిరంలో రాయలసీమ హక్కుల దినోత్సవాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్వహించింది.

ఈ సందర్భంగా వై.యన్.రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం కూడా రాయలసీమకు హక్కులను కల్పించినప్పటికీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ హక్కుల అమలు దిశగా అడుగులు వేయడంలో విఫలమయ్యాయనీ, తద్వారా

రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక వెనుకకు నెట్టివేయబడిందని విమర్శించారు.ప్రభుత్వాలు ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను చేపడుతామని అంటూనే రాయలసీమ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులలో తీవ్ర వివక్షతను చూపడం వలన కృష్ణా, తుంగభద్ర నదీ జలాలలో హక్కులు ఉన్న నీటిని కూడా వినియోగించుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి,

పాణ్యం మండలం రైతు నాయకులు మురళీ ధర్ రెడ్డి,రామ ప్రసాదరెడ్డి, రామసుబ్బారెడ్డి, వెలుగోడు రైతు సంఘం నాయకులు నస్రుల్లా ఖాన్, నంద్యాల మండల రైతు నాయకులు మాజీ సర్పంచ్ రామ గోపాల్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, మహమ్మద్ పర్వేజ్, భాస్కర్ రెడ్డి, రాజేశ్వరరెడ్డి, క్రిష్ణా రెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు పులి కొండన్న, గోస్పాడు మండల రైతు నాయకులు చిన్న రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, ఈశ్వరరెడ్డి, బండిఆత్మకూరు మండల రైతు నాయకులు శివరామిరెడ్డి,సంజీవరెడ్డి, గాయకుడు గౌడ్, షణ్ముఖరావు, మహానంది మండల రైతు నాయకులు సాకేశ్వరరెడ్డి, సదాశివరెడ్డి, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి నిర్ధారణ

**జూపాడుబంగ్లా నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** మండలం పరిధిలోని మండ్లెం, తంగడంత

గ్రామాలలో పంటల అంచనా దిగుబడి లెక్కింపు పై పంటకొంత ప్రయోగాలను ముఖ్య ప్రణాళిక అధికారి జే వేణుగోపాల్ (సీపీఓ) నంద్యాల వారి పర్యవేక్షణ లో మండ్లెం, తంగడంచ రెవెన్యూ గ్రామంలో మొక్కజొన్న పంట పై సాధారణ పంటకోత ప్రయోగాలు నిర్వహించనైనది. 5%శ%5 మీటర్ల ప్లాటులో కేజీ28.770 గ్రాములు వచ్చిందని , తంగడంచ గ్రామంలో5%ఇ%5 మీటర్ల ప్లాట్ కేజీ15.660 గ్రాములు దిగుబడి వచ్చినట్లు ముఖ్య ప్రణాళిక అధికారి జె వేణుగోపాల్ తెలిపారు. ఈ పంట కోత ప్రయోగాలలో మండల సహాయ గణాంక అధికారి ఏ.హనుమంతు, పంటల బీమా ఏజెంట్ అజ్మీతుల్లా వీఆర్వో ఈశ్వరయ్య, విహెచ్ఏ బాలిశ్వర్, విఆర్ఏ రహీం, విహెచ్ఏ వెంకటేష్, రైతులు పాల్గొన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం సందర్శించి ఆవరణంలో నీ ఉన్న రెవెన్యూ వర్షమాపక కేంద్రము పరిశీలించారు. జె వేణుగోపాల్ ముఖ్యప్రణాళిక అధికారి (సిపిఓ ) తాసిల్దార్ అధ్యక్షతన ఉప తాసిల్దార్లు, ఎయస్ఓ, వీఆర్వోలతో

సమావేశమై మండలము మరియు ప్రొఫైల్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సిపిఓ సూచించారు. గణాంక శాఖకు సంబంధించిన అన్నిరికార్డులనుపరిశీలించారు. మండలానికి మొదటిసారిగా ముఖ్య ప్రణాళిక అధికారి( సిపిఓ) సందర్శించినందుకు తహసిల్దార్ మరియు సిబ్బంది హర్షం తెలియజేశారు.

## తితిదే ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు

### –డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16 . పల్లె వెలుగు న్యూస్** :గీత జయంతిని పురస్కరించుకుని నంద్యాల పట్టణం, పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం నందు డిసెంబర్ 9వ తేదీ సోమవారం ఉదయం 9–00 గంటల నుండి భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, శ్రీకృష్ణ మందిరం అధ్యక్షులు పార్థసారధికృష్ణ, ఉపాధ్యక్షులు చంద్రస్వామి, తెలిపారు. 6వ అధ్యాయము ఆత్మ సంయమ యోగంపై, ( ధ్యాన యోగం) 6–7 తరగతులకు ఒక విభాగంగా, 8–9 తరగతులకు ఒక విభాగంగా, అదేవిధంగా భగవద్గీత18 అధ్యాయాలలోని 701 శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18 సంవత్సరాల లోపు వారికి ఒక విభాగంగా,18 సంవత్సరాల వయసు పైబడిన వారికి వేరు వేరుగా పోటీలు నిర్వహిస్తున్నట్లు, నాలుగు విభాగాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబందించిన

కరపత్రాలను శ్రీకృష్ణ మందిరం నందు ఆవిష్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ మందిరం కమిటీ కోశాధికారి జీనేపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి శివశంకర్ యాదవ్, పృథ్వీరాజ్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, గోపాల్ యాదవ్, రామ్మోహన్ యాదవ్, కేశాపురం సుహాసిని, రాధాలక్ష్మీ, సూర్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరములకు 9059802265, 9441008677 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోగలరని తెలిపారు.

## నారావారిపల్లెలో ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ ,ఎస్పీ, కమిషనర్

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** నారావారి పల్లి, చంద్రగిరి మండలం, తిరుపతి జిల్లా, నవంబర్ 16: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు (72) నేడు హైదరాబాద్ లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన క్రమంలో వారి పార్థివ దేహం అంత్యక్రియలు ఆదివారం నారా వారిపల్లి నందు జరగనున్న నేపథ్యంలో సిఎం చంద్రబాబు నాయుడు, విద్యా మరియు ఐటి శాఖామంత్రి నారా లోకేష్ వారి కుటుంబ సభ్యులు హాజరు కానున్నారు. రామ్మూర్తి నాయుడు గారు 1994 – 1999 మధ్య చంద్రగిరి ఎమ్మెల్యేగా తమ సేవలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్. ఎస్పి సుబ్బరాయుడు, జెసి శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య, పలువురు జిల్లా అధికారులు ఏర్పాట్లను నేటి శనివారం మధ్యాహ్నం పరిశీలించారు.

## సిపిఎం అర్జీకి స్పందన,శివపురం వాగును పరిశీలించిన ఏ ఈ

**కొత్తపల్లి: నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** గత నెల 29న కొత్తపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో సిపిఎం నాయకులు ఎన్ స్వాములు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ కే రాజేష్ లు నందికొట్కూరు గౌరవ శాసనసభ్యులు జయసూర్య గారికి ఇచ్చిన అర్జీలకు స్పందన లభించింది కొత్తపల్లి మండలంలోని గత 46 సంవత్సరాలుగా శివపురం వద్ద ఉన్న ఎద్దులేరు వాగు పొంగిపొర్లడం వల్ల దాదాపుగా 14 గ్రామాల కు రాకపోకలు నిలిచిపోవడంతో ఇబ్బందులు కలిగేది ఎన్నోసార్లు సర్వసభ్య సమావేశాలలో ప్రజాప్రతినిధులకు శాసనసభ్యులకు ఈ వాగు నిర్మాణం చేయకపోతే కలిగే ఇబ్బందులు పెళ్లిళ్లకు అనారోగ్య బారిన పడిన వారికి ఏవైనా అనుకోని పని వారి కారణాలవల్ల ప్రమాదాలు సంభవించిన ఈ వాగు దాటనీయ లేదని పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ రాజు తలుసుకుంటే దెబ్బలు కొదమ అన్న విధంగా ఎప్పుడో చేయాల్సిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని సాత్సారం చేశారు ఇప్పటికైనా శివపురం పెద్దవాగు వద్ద హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని మండలంలో ఎత్తిపోతల పథకాలు మెట్ట భూములకు సాగునీళ్ళు ఇవ్వాలని సింగరాజు పల్లె గంగ రేగు వాగు చెరువుకు వంటకాలువలు ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే జయసూర్య గారిని కోరడం జరిగింది ఎమ్మెల్యే గారు సమస్యలపై చొరవ

చూపించడం వల్ల ప్రభుత్వం అధికారులు స్పందించి ఆర్ అండ్ బి ఏ ఈ ఈ రవికాంత్ శనివారం నాడు బ్రిడ్జిని పరిశీలించి మూడు కోట్ల 40 లక్షలతో ప్రతిపాదనలు పంపించారని తెలిపారు ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే 14 గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరినట్లే అని జయ సూర్య గారికి సిపిఎం నాయకులు స్వాములు సంజీవ రాయుడు ఏసన్న బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ శివపురం గ్రామ సర్పంచ్ ఎర్రం చంద్రశేఖర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు

# తుడా టవర్స్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

## తుడా ఉపాధ్యక్షులు ఎన్. మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఆధ్వర్యంలో రాయల చెరువు రోడ్డు లో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తుడా ఉపాధ్యక్షులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు.

శనివారం ఉదయం నగరంలోని రాయల్ చెరువు రోడ్ లో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణంలో వినియోగిస్తున్న వస్తువుల నాణ్యత ప్రమాణాలను ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం తుడా కార్యాలయంలో అధికారులతో సమావేశమై సమీక్షించారు. గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులతో నిర్మిస్తున్న తుడా టవర్స్ లో ఏర్పాటు చేయనున్న తలుపులు, బాత్ రూము లో వినియోగించే వస్తువులు, పైపులు, టైల్స్ తదితరాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మౌర్య మాట్లాడుతూ తుడా టవర్స్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు. ప్లాన్, ఎలివేషన్ తదితర అంశాలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఇచ్చిన గడువు లోపు పనులు పూర్తి చేయాలని అన్నారు. వీలైనంత త్వరగా పనులు చేస్తే విక్రయానికి వేలం నిర్వహించెందుకు వీలుంటుందని అన్నారు.ఉపాధ్యక్షుల వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, అడ్వైజర్ రామకృష్ణ రావు, డి.ఈ.భాషా, ఏ.ఈ.షణ్ముగం, కె.పి.సి సంస్థ ఈ.డి.సుశీల్ కుమార్, తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితకు స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :16** డోన్ పట్టణంలోని నెహ్రూ నగర్ కాలనీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న కవి రాజహంస బిరుదాంకితులైన తోగట సురేష్ బాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది డోన్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన సందర్భంగా స్ఫూర్తి సేవా సమితి సభ్యులు సంస్థ ఆధ్వర్యంలో శనివారం నాడు సురేష్ బాబుని వారు పని చేసే పాఠశాలలో విద్యార్థుల మధ్యన శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ కాలనీ స్కూల్ ఉపాధ్యాయ బృందం, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, సురేష్, మోహన్ గౌడ్, నారాయణ స్వామి, బ్రహ్మానందరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలను కాళ్లు అరిగేలా తిప్పుతున్న ఎమ్మార్వో -సిపిఐ

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16.పల్లె వెలుగు న్యూస్** ):ఎమ్మార్వో కార్యాలయానికి సంత కాల కోసం అప్లికేషన్లు తీసుకొని వస్తున్న వారికి చుక్కలు చూపుతున్న నంద్యాల మండల తహసిల్దార్ అని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం మాట్లాడుతూ పట్టణ ప్రజలు చుట్టు ప్రక్కల ప్రజలు చిన్నచిన్న సమస్యలపై వారు ఉన్న వార్డులలో అప్లికేషన్లపై వీఆర్వోలతో సంతకం చేయించుకుని తహసీల్దార్ కార్యాలయం కు వస్తే అక్కడ ఆర్ ఐ ఎమ్మార్వో సంతకాలు చేయరు అక్కడ పెట్టి పోండి అని నెలల కొద్ది జరపడం జరుగుతుంది .ముఖ్యంగా మాదిగలపై ఎమ్మార్వో కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారు ఎందుకంటే మాదిగలు వారి తాత ముత్తాతల కాలం నాటి నుండి శుభాలకు అశుభాలకు తప్పెట కొడుతూ జీవనం సాగిస్తూ ఉంటారు.అటువంటి వారికి ప్రభుత్వం డబ్బు కళాకారునిగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుంది. దానికి వారు ఉండే ఏరియాలలో వీఆర్వో తో సంతకం చేయించుకుని ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న ఆర్ ఐ తో ఎమ్మార్వో తో సంతకం చేయించుకుని కలెక్టర్ కార్యాలయంలో ఇస్తే వారు పది రోజులలో ఇంటికి గుర్తింపు కార్డులు పంపుతారు అలా గుర్తింపు కార్డులను కావాల్సిన వారు ఉండే ఏరియాలో విఆర్ఓ తో సైన్ చేపించుకొని ఆర్ ఐ ఎమ్మార్వో దగ్గరకు పోతే వెనక్కి తిరిగి పంపుతున్నారు ఆర్ ఐ ని అడిగితే ఎమ్మార్వో ని అడిగి రండి పెడతా అని వెనక్కి పంపుతున్నారు ఎమ్మార్వో దగ్గరకు పోతే మరలా వీఆర్వో కి వెరిఫై కోసం పంపుతున్నారు ఇలా ఒక గుర్తింపు కార్డు కోసమే ఎమ్మార్వో కార్యాలయం దగ్గర పని కాక పోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు.కనుక కలెక్టర్ ఆర్డీవో నంద్యాల ఎమ్మార్వో కార్యాలయంలో జరుగుతున్న సమస్యలను పరిష్కరిం చాలని అన్నారు. లేనియెడల సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యం లో పట్టణ ప్రజలను కలుపుకొని ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతు కార్మిక సంఘాల హెచ్చరిక కరపత్రాలు పంపిణీ.

## రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు.

**బేతంచెర్ల నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల మండలం కనుమ క్రింది కొట్టాల గ్రామ రైతులతో శనివారం నాడు సమావేశం నిర్వహించడం జరిగింది. బేతంచెర్ల మండల రైతు సంఘం నాయకులు బి. బాలశేఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశనికి ఎ.పి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు హాజరై మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు, వ్యవసాయ, కార్మికుల సమస్యలను పట్టించు కోవడం లేదన్నారు. రైతుల పేరిట ఉరితాడు కాగల, విద్యుత్ బిల్లును ఉపసహరించాలని, బేతంచెర్ల మండలం గూటుపల్లె చెరువును రిజర్వాయర్ గా నిర్మించాలని, కౌలు రైతులకు భూ యజమాని సంతకం ఉండాలన్న నిభందనను తొలగించాలని, రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు 10 వేలు రూపాయలు పెన్షన్ ను అమలుచేయాలని, దశబ్దాల పాటు స్వశక్తి తో కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా జంగిటి మద్ధిలేటి, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కమిటి సభ్యులుగా వి.సుబ్బరాయుడు,తిరుపాలు, సుబ్బయ్య, గోపాల్, నాగలక్ష్మి, ఆది లక్ష్మి, రాధమ్మ తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చైతన్య స్కూల్ నందు సేఫ్ ఇండియా కార్యక్రమం

## -రోడ్డు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన -అడిషనల్ ఎస్పీ అడ్మిన్ , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16 .పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు సేఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని చామకాల్వ వద్ద గల శ్రీ చైతన్య స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు మరియు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా, శ్రీ చైతన్య విద్యాసంస్థల సురేష్,కోటయ్య ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ ఈజ్ కమ్యూనిటీ కన్సర్ అనే నినాదంతో రోడ్డు మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం నందు పోలీస్ అధికారులచే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వలన జరిగే పరిణామాలపై అవగాహన కల్పించడంతోపాటు క్రింది తెలిపిన ట్రాఫిక్ నిబంధనలు మీరు పాటిస్తూ మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో చామకాలువ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు స్పీడ్ త్రిల్ బట్ ఇట్ కిల్స్, సేఫ్టీ ఫస్ట్ స్పీడ్ నెక్స్ట్అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి వాహనదారులకు సేఫ్ డ్రైవింగ్ చేయాలని, మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లు అనగా 18 సంవత్సరాలలోపు వారు డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనం నడప రాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,ఓవర్ లోడుతో వాహనాలు నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, కారులో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేస్తూ గులాబీ పువ్వులు ఇస్తూ క్షేమంగా గమ్యం చేరాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గారు శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థల సురేష్ ,కోటయ్య, ప్రిన్సిపల్ రఘునాథ్ రెడ్డి ,బాబు చౌదరి, ఫీబి రిబ్కా, ప్రసాద్ ఖలీల్ తదితరులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన పసుపు వర్ణ ఆక్టివిటీ

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16 .పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాల నందు పసుపు కలర్ ఆక్టివిటీని పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు పసుపు వర్ణము దుస్తులు ధరించి పసుపు కలర్ వస్తువులు మరియు ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా పసుపువర్ణ ఆక్టివిటీని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ పసుపు వర్ణం శుభానికి సూచన అని తాజాదనానికి సంతోషానికి పాజిటివిటీగా,క్లారిటీగా శక్తివంతంగా, ఉత్సాహవంతంగా, నీతికి, నిజాయితీకి సూచకమని తెలిపారు. ఈ కలర్ ఆహార పదార్థాలు పిల్లలను ఎంతో ఆకర్షించడం ,చిన్నపిల్లల పడక గదిలో కూడా పిల్లలకి పాజిటివ్ తరంగాలను పడేలా పసుపు రంగు కలర్ గోడలకు పూస్తారు. ఇంత విశిష్టత కలిగిన పసుపు వర్ణం రోజున జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపాల్ మాధవీలత విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి -బజరంగ్ దళ్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 16 .పల్లె వెలుగు న్యూస్** ):అయోధ్యకర సేవలో ఆనాడు బలిదానమైనటువంటి కొఠారి సోదరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం బజరంగదళ్ దధీచి రక్తదాన శిబిరం పేరిట రక్తదాన శిబిరాలని నిర్వహిస్తుంది.అందులో భాగంగా నంద్యాల విశ్వ హిందూ పరిషత్ కార్యాలయం భగీరథ సదన్ లో నంద్యాల బ్లడ్ సెంటర్ వారి సహకారంతో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ లతోపాటు 26 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బచ్చు సంతోష్ , విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు చంద్రమౌళీశ్వర రెడ్డి , రాష్ట్ర విద్యార్థి ప్రముఖ్ కమ్మయ్య , నగర అధ్యక్షులు బాబు, వెంకటసుబ్బయ్య , జిల్లా కన్వీనర్ నాగిరెడ్డి , రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన బ్లడ్ అచ్చు , మనోహర్ , శ్రీకాంత్ , మోహన్ కిరణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా అవార్డు ప్రదానం

**తిరుపతి ప్రతినిధి. నవంబర్ 16 .పల్లె వెలుగు న్యూస్** తిరుపతి జిల్లా గూడూరు మండల పరిధి విందూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత కొండూరు వెంకటేశ్వరరాజుకు ఇంటర్నేషనల్ సోషల్ మీడియా అవార్డు 2024 లభించింది. వివిధ ప్రసార మాధ్యమాల వేదికగా రచనలు, సృజన చిత్రాలతో రెండు దశాబ్దాలుగా సామాజిక చైతన్యానికి ఆయన చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ తమిళనాడుకు చెందిన అంతర్జాతీయ సేవా సంస్థ రాయ్ ట్రస్టు ఇంటర్నేషనల్ వారు పత్రిక దినం సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఇందుకు సంబంధించిన ధృవపత్రాన్ని రాయ్ ట్రస్టు ఇంటర్నేషనల్ అధ్యక్షుడు, యునైటెడ్ నేషన్స్ వాలంటీర్, ఎన్ దురై రాయప్పన్ అంతర్జాలం ద్వారా గురువారం వెంకటేశ్వరరాజుకు బహుకరించారు.

## సంఘమేశ్వరంలో జాలర్ ఏర్పాటు

**కొత్తపల్లి: నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** పవిత్ర పుణ్యక్షేత్రమైన సప్తనది సంగమేశ్వరంలో ఎగువ పుష్కర ఘాటవద్ద భక్తులు స్నానాలు చేసేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా శనివారం ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో జాలర్ ఏర్పాటు చేశారు. సుమారు 300 అడుగుల పొడువు, ఐదు అడుగుల ఎత్తుగల జాలర్ను భక్తుల సహకారంతో ఏర్పాటు చేశామన్నారు. ఈ జాలర్ను రూ.25వేలు వ్యయంతో ఆత్మకూరుకు చెందిన రైతు బీ.వెంకట నాగేశ్వరరావు అనే భక్తుడు సహకారంతో ఏర్పాటు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇకపై భక్తులు స్నానాలు ఆచరించే సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఈ జాలర్ ఎంతో తోడ్పాటు నిస్తుందన్నారు. సంగమేశ్వర ఆలయాభివృద్ధికి మరికొంత మంది భక్తులు, దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# నంద్యాల జిల్లా డిఆర్ఓ కి మరియు డిఇఓ కి వినతి పత్రం

**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :16** ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధోని రాజు యాదవ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ నంద్యాల జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్ వారు మాట్లాడుతూ

డోన్ లోని ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో 380 మందిపైగా విద్యార్థినిలు ఉండటం వలన కొంతమంది వార్డెన్లు దుర్బుద్ధితో తమ డివిజన్ పరిధిలో లేకున్నా నందికొట్కూరు బీసీ బాలికల వసతి గృహం వార్డెన్ డిప్యూటేషన్ పై డోన్ కు రావడానికి నందికొట్కూరు ఎమ్మెల్యే కి తప్పుడు సమాచారం ఇచ్చి రికమండేషన్ లెటర్ తీసుకోవడమే కాకుండా, జిల్లా కలెక్టర్ కి కూడా తప్పుడు సమాచారం ఇచ్చి డోన్ కు డిప్యూటేషన్ పై రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, అయితే ఇటువంటివారు రావడం వల్ల విద్యార్థుల పట్ల ఏమాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తారని, నందికొట్కూరులో బీసీ బాలికల హాస్టలను మూసివేసినట్లే డోన్ బాలికల వసతి గృహాన్ని కూడా మూసివేసే దిశగా తీసుకెళ్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ముందుగా నందికొట్కూరు బీసీ బాలికల వసతి గృహాన్ని అభివృద్ధి చేయకుండా మూసి వేయడంపై సమగ్ర విచారణ జరిపి వార్డెన్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకునే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు.

అనంతరం నంద్యాల జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డి ని కలిసి కొన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, విద్యార్థుల హక్కులను కాలరాస్తూ సెలవుల దినాలలో కూడా పాఠశాలల్లో తరగతు నిర్వహిస్తున్నారని నంద్యాల జిల్లా విద్య అధికారి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. విద్యార్థులకు ఏమాత్రం

విశ్రాంతి ఇవ్వకుండా వారిని, మానసికంగా హింసిస్తున్నారని అయితే ఒత్తిడికి లోనైనటువంటి విద్యార్థులు చెడు వ్యసనాలకు, చెడు ఆలోచనలకు లోనై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఇప్పటికైనా విద్యార్థుల పట్ల వారి జీవితాల పట్ల ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ఆలోచించాలని లేనిపక్షంలో అట్టి విద్యాసంస్థలపై ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

# అపార్ ఐడీ విద్యార్థులకు తప్పనిసరి

**జూపాడుబంగ్లా నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** మండలంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శనివారం స్కూల్ హెచ్ఎంలకు ఆపార్ డేటా ఎంట్రీపై డివైఈఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఈఓ మాట్లాడుతూ ఒక విద్యార్థి ఒక దేశం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యూడైస్ ప్లస్ విధానంలోకి విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని,విద్యార్థులసర్వే అపార్ ఐడి వేగవంతం చేయాలని డివైఈఓ ఆదేశించారు.రాబోయే కాలంలోఈ ఐడీకి ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. మండలంలోని 4644 మంది విద్యార్థులకు గాను ఇప్పటివరకు 2935 మంది నమోదు చేసుకున్నారని ఎంఈఓ చిన్న మద్దిలేటి తెలిపారు. అలాగే ఆధార్ లో తప్పులు ఒప్పులు ఉంటే వాటిని సరిచేసుకొని అపార్ ఐడిని నమోదు చేయించు కోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

**నందికొట్కూరు నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** నందికొట్కూరు పట్టణంలోని శనివారం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మరియు సంత గేట్ పాఠశాలలను ను జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం మెనూ వివరాలను పరిశీలిస్తూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం ఎంఈఓ సుభాన్ తో కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశమై పదోతరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రణాళికలతో సిద్ధపడాలని, ఆఫర్ కార్డ్ నమోదు వివరాలను పొరపాట్లకు తావివ్వకుండా చూసుకోవాలని వారికీ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచితలకు మోసపోయి సైబర్ నెరగాళ్లు వలలో పడవద్దు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి మహానంది ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి

**మహానంది నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మహానంది పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు,యువకులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏదో ఒక లింక్ పంపించి,ఆశ చూపడంతో అమాయక యువత వారి ఉచ్చులో పడి నిలువునా దోపిడీకి గురవుతున్నారన్నారు.ఉచితలకు మోసపోయి సైబర్ నెరగాళ్లు వలలో పడవద్దు అన్నారు.వాహనదారులు రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు.వాహనదారులు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.అతివేగం అనర్థాలకు దారితీస్తుందన్నారు.వాహనం నడిపేటప్పుడు ఇంటి వద్ద మీకోసం మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారని విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు.ముఖ్యంగా తాగి వాహనాలు నడపరాదన్నారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ హెడ్డే సత్యనారాయణకు టిడిపి నాయకుల సన్మానం:

**నవంబర్ 16 వెలుగోడు-పల్లె వెలుగు న్యూస్** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న జిల్లా పరిషత్ పాఠశాల వెలుగోడు ప్రధానోపాధ్యాయులు శ్రీ హెడ్డే సత్యనారాయణ గారికి , వెలుగోడు టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్ గారు, రైతు సంఘం అధ్యక్షులు , చెలిమిళ్ళ సూర్యనారాయణ గారు ,, తెలుగు శీను , ముజీబ్ , మనోహర్ మెకానిక్ ఉస్మాన్ హెడ్మాస్టర్ గారికి శుభాకాంక్షలు తెలియజేసి, ఘనంగా సన్మానించడం జరిగింది.

# మన్నే సుబ్బారెడ్డి ని కలిసిన రైల్వే ఉద్యోగులు

**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :16** డోన్ పట్టణం శనివారం ఉదయం ఎమ్మెస్సార్ ఆఫీస్ నందు రైల్వే ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్రాయం జోనల్ ప్రెసిడెంట్ , అల్ ఇండియా ఎస్సి %డ% ఎస్టీ రైల్వే ఎంప్లాయ్ అసోసియేషన్ , సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ ,సికింద్రాబాద్ , జాషువా, మధుసుధన్, సుధాకర్, కృష్ణమూర్తి, సుదర్శన్, గంగాధర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**మహానంది నవంబర్ 16పల్లె వెలుగు న్యూస్** గ్రంథాలయ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన నాయకులను స్మరించుకోవడం మన బాధ్యత అని ఎంఈఓ 2 నారాయణ పేర్కొన్నారు.57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు పాతూరి నాగభూషణం,అయ్య%శీ%కి వెంకట రమణయ్య,గాడిచర్ల హరి సర్వోత్తమ రావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారుగ్రంథాలయంలో విజ్ఞానాన్ని పెంపొందించే అనేకమైన పుస్తకాలు లభిస్తాయన్నారు.తద్వారా చదువుల్లో మనం ఎంతో ఉన్నత స్థానానికి వెళ్ళగలమని విద్యార్థులకు తెలియజేశారు.ఈ

కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎం.రవిరాజు,దూదేకుల చంద్రమౌళి,తిమ్మాపురం ఏపీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నవంబర్ 16 వెలుగోడు - పల్లె వెలుగు న్యూస్** శ్రీ గౌరవనీయులైన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు 113, 114 కన్వీనర్ బియ్యం మురుజ గారి బూత్ లో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్ గారు రహంతుల్లా సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు.....

# శ్రీ మద్ధిలేటీ స్వామి ఆదాయం 4 లక్షల 85 వేల492 రూపాయల ఆదాయం సమకురిందన్న ఈఓ.

**బేతంచెర్ల నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం ప్రముఖ వైష్ణవ క్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం నకు సూదుర ప్రాంతాల నుండి అధికలో భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకొని వారి వారి మొక్కులను చెల్లించుకున్నారు , వేకువ జామునుండే గండ దీపాలు, పుట్టువెంట్రుకలు, తలనీలాలు, అభిషేఖాలు మొదలగు మొక్కులు చెల్లించుకున్నవారు. తద్వారా శ్రీ స్వామి వారి సీవాటికెట్లు, లడ్డు ప్రసాదములు, కేశ ఖండనము, రూముల బాడుగలు మొదలగు వాటిద్వారా ఈ శనివారం స్వామివారికి 4 లక్షల 85 వేల 492 రూపాయలు ఆదాయం సమకూరిందని ఉపకమిషనర్ %డ% దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలిపారు.

# దాతలు అంటే అధికారులకు చిన్న చూపా

**నంద్యాల బ్యూరో . నవంబర్ 16 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా మహానంది క్షేత్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది అంటే దానిలో దాతల సహకారం ఎంతో ఉంది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు దాతల సహకారంతో జరిగాయా లేక దేవస్థానం తన సొంత నిధులతో ఖర్చు చేసి ఉత్సవాలు నిర్వహించారా. నంద్యాల మార్కెట్ ప్రసాద్ గత 24 సంవత్సరాల నుంచి స్వచ్ఛందంగా శివయ్య మీద భక్తితో ప్రతి రోజూ క్షేత్రంలో అన్నదాన కార్యక్రమానికి సరిపడు కూరగాయలు వితరణ చేస్తున్నారు. అలాంటి దాతను పిలిచి అవమానించారా అనే అంశంపై మహానంది క్షేత్రంలో చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం జరిగిన కార్తీక పౌర్ణమి సందర్భంగా మహానంది క్షేత్రంలో జరిగే జ్వాలాతోరణం మరియు కోటి దీపోత్సవ కార్యక్రమానికి నంద్యాల కు చెందిన మార్కెట్ ప్రసాద్ దంపతులను దేవస్థానం అధికారులు ఆహ్వానించారని సమాచారం. ఆహ్వానించడానికి కారణం కూడా కొన్ని సంవత్సరాల నుంచి నిరంతరం అమలవుతున్న నిత్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి ఉచితంగానే కూరగాయలతో పాటు, దసరా, కార్తీక మాసం, మహాశివరాత్రి, ఉగాది మరియు ఇతర పర్వదినాలు కార్యక్రమాలకు తన వంతు సహాయంగా ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తున్నారు. అందులో భాగంగానే గుర్తించి ఆహ్వానం పంపినట్టు తెలుస్తుంది. క్షేత్రానికి వచ్చిన తర్వాత ఆలయ అధికారులు స్పందించక పోవడంతో మార్కెట్ ప్రసాద్ దంపతులు నిరాశతో, బయటకు వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. దాతలు విషయంలో మహానంది క్షేత్రం అధికారులు ఈ మధ్య కాలంలో వింత ధోరణి అవలంబిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు . ఎలాంటి దాతను అయినా నిర్లక్ష్యం చేస్తే ఆలయ అభివృద్ధికి ఆటంకం కలిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు . రాజకీయ నాయకులకు ఇచ్చే ప్రాధాన్యత దాతలకు ఇవ్వడం లేదు. మార్కెట్ ప్రసాద్ తనకు జరిగిన ఇబ్బంది కర పరిస్థితి ని పోన్ లో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారని తెలుస్తోంది..

# ఆవుల దొడ్డి గ్రామంలో కార్తీక వనభోజన కార్యక్రమం

**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :16** డోన్ మండలం ఆవుల దొడ్డి గ్రామ సమీపంలో వెలసిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం కార్తీక వనభోజనా కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు భక్తుల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఆలమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ శేషఫణి గౌడ్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 57 వ జాతీయ గ్రంథాలయం వారోత్సవములు.

**బేతంచెర్ల నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్**

బేతంచెర్ల పట్టణంలో గల డిజిటల్ లైబ్రరీ నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా, గ్రంథాలయాల ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులైన పోతూరి నాగభూషణం,ఎమ్మెస్సార్ రంగనాథం మరియు అయ్యాంకి వెంకటరమణ, గాడిచెర్ల హరి సర్వోత్తమ రావులు గ్రంథాలయాలను అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం గురించి తెలిపి, వారిని స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మధు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ

**నవంబర్ 16 వెలుగోడు- పల్లె వెలుగు న్యూస్** నంద్యాల పట్టణం లోని శ్రీకృష్ణ దేవాలయం నందు ఈరోజు జరిగిన రాయలసీమ జోన్ సమావేశమునకు హాజరైన నందికొట్కూరు ఆత్మకూరు ఆత్మకూరు నియోజకవర్గ పెద్దలు మరియు నాయకులు



## రామ్మూర్తి నాయుడు మృతి పట్ల ఇరిగెల సంతాపం

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతిపై శనివారం రోజున ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి సూర్యనారాయణ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో జనసేన నాయకులు రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్, రంగస్వామి సజ్జల నాగేంద్ర, డాల్ రత్నమయ్య, పాల్గొన్నారు

## మహానంది పుణ్యక్షేత్రంలో హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ జి.రమణారావు పూజలు





**మహానంది నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ జి.రమణారావు కుటుంబ సమేతంగా శనివారం రాత్రి పూజలు నిర్వహించారు.వీరికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వారు స్వామి అమ్మవార్లకు అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి శేషవస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అవగాహన తోనే హెచ్ఐవి నిర్మూలన.

**బేతంచెర్ల నవంబర్ 16 పల్లె వెలుగు న్యూస్** హెచ్ఐవి అను వ్యాధిని అందరి సహకారంతోనే నిర్మూలన సాధ్యం అతుందని ఏడీఎం అండ్ హెచ్ ఓ శారదాబాయి అన్నారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో కొత్తగా ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న రికార్డులను పరిశీలించారు హెచ్ఐవి టెస్టింగ్ చేసే విధానాన్ని తెలుసుకున్నారు. డాక్టర్ స్వప్న వాణి ప్రియ మాట్లాడుతూ హెచ్ఐవి మరియు టీవీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం యూపీహెచ్సి కొత్త బస్ స్టాండ్ మరియు అల్లా బకాష్ దర్గా యూపీహెచ్సీకి వెళ్లి,రికార్డులను పరిశీలించారు.హెచ్ఏఎన్డిఎస్ కార్యాలయానికి వచ్చి పరిశీలించారు. అందరి సమన్వయం సహకారంతోనే హెచ్ఐవి ని నిర్మూలించ గలము అని హెచ్ఏఎన్డిఎస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మరియు హెచ్ ఏఎన్డిఎస్ సిబ్బంది పాల్గొన్నారని జి. మధు కుమార్ తెలిపారు.

## స్థానిక ఎన్నికలే టార్గెట్‌గా పనిచేయండి

**షాద్‌నగర్ అర్బన్, నవంబరు పల్లె వెలుగు న్యూస్** స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఫరూఖ్‌నగర్ మండలశాఖ అధ్యక్షుడు వెంకటేషయాదవ్ అధ్యక్షతన శనివారం స్థానిక ఏబీ కాంప్లెక్‌లో ఫరూఖ్‌నగర్ మండల సభ్యత్వ నమోదుపై సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిలు హాజరై మాట్లాడారు. పల్లె ప్రాంతాల్లో సైతం పార్టీ సభ్యత్వం సానుకూలంగా సాగిందని, కేంద్ర అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలు చర్చిస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సంస్కరణలతో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్న ప్రస్తుత తరణంలో స్థానిక సంస్థల్లో సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, జడ్పీటీసీలుగా పోటీచేసి గెలవడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని కోరారు. వంశీకృష్ణ, వెంకనోళ్ళ వెంకటేష్, లమ్కర్‌నాయక్, వి.నర్సింహ, వినోద్‌నాయక్, పి.సురేష్, రఘుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలం నవంబర్ 16పల్లె వెలుగు న్యూస్** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) (16.11.2024) జి. విజయగౌరి మరియు వారి బృందం, గుంటూరు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శనా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, మూషికవాహన, భోశంభో.. శివశంభో, నమశ్శివాయతే తదితర గీతాలకు అదితి, సంజన, పూజిత, వినూత్న, అక్షర, శృతి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.

అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీసాయినాట్యాంజలి ఫైన్ ఆర్ట్సు డెవలప్మెంట్ అసోషియేషన్, నంద్యాల వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

## ఐటీ పార్కు ఏర్పాటయ్యేనా?

### మాదారం ఐటీ పార్కుకు ప్రభుత్వం సేకరించిన భూమి

### భూ సేకరణకు 11ఏళ్లు కాలయాపన

### రైతులకు పరిహారం చెల్లించి రెండేళ్లు

### అభివృద్ధి జాడలేని మాదారం ఐటీ పార్కు

**ఘట్‌కేసం పల్లె వెలుగు న్యూస్** అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్న చందంగా మారింది మాదారం ఐటీ పార్కు పరిస్థితి. ఈ ప్రాంతంలోకి పరిశ్రమలు వస్తే తమ పిల్లలకు ఉపాధి, ఉద్యోగావకాశాలు వస్తాయన్న ఆశతో అక్కడి రైతులు తమ భూములను ప్రభుత్వానికి కట్టబెట్టారు. అధికారుల తాత్సారం వల్ల 2011 నుంచి చేపట్టిన భూసేకరణ సుదీర్ఘకాలం కొనసాగి 2022లో పూర్తయ్యింది. రైతులకు అదే ఏడాది జూలైలో పరిహారం అందజేశారు. కానీ ఇంత వరకు మాదారం ఐటీ పార్కు మాత్రం ఏర్పాటు కాలేదు.

**ఏళ్ల తరబడి కాలయాపన**

మేడ్చల్ జిల్లా, ఘట్‌కేసర్ మండలం, మాదారం సర్వేనెంబర్ 225లో మొత్తం 319ఎకరాల అసైన్డ్‌భూమి ఉంది. అందులో నుంచి 219 ఎకరాల భూమిని 1978లో 89మంది రైతులకు ప్రభుత్వం అసైన్డ్‌పట్టాలు ఇచ్చింది. మిగతా భూమి ప్రభుత్వ ఆధీనంలోనే ఉంది. కొంతమంది అసైన్డ్‌పట్టాదారులు భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగించారు. తిరిగి ఈ భూమిని స్వాధీనం చేసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. 2011లో సర్వేలు ప్రారంభించింది. అనేకసార్లు అధికారులు అసైన్డ్ రైతులతో గ్రామసభలు ఏర్పాటుచేశారు. సర్వేల పేరుతో అధికారులు దాదాపు 11ఏళ్లు కాలయాపన చేసి, సర్వే ప్రక్రియ పూర్తిచేసిన అధికారులు జూలై 2022లో ఎకరాకు రూ.32లక్షల పరిహారం చెల్లించి భూమిని స్వాధీనం చేసుకుంది. కానీ 14అసైన్డ్‌పట్టాదారుల వద్ద రికార్డులు సక్రమంగా లేకపోవడంతో 54ఎకరాల భూమికి పరిహారం చెల్లించలేదు. సేకరించిన భూమిని ప్రభుత్వం ఐటీపార్కు కోసం టీఎసఐఐసీ (తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలికసదుపాయాల సంస్థ)కు కట్టబెట్టింది. సర్వేల పేరుతో ఏళ్ల తరబడి కాలయాపన చేసిన అధికారులు పరిహారం చెల్లించి రెండేళ్లు దాటిన మాదారం ఐటీ పార్కులో ఎలాంటి అభివృద్ధి కనిపించడంలేదని స్థానికులు వాపోతున్నారు. తమ ప్రాంతంలో పరిశ్రమలు వస్తే తమ పిల్లలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్న ఆశతో భూమిని అప్పగిస్తే అధికారులు తాత్సారం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి జరిగే విధంగా పరిశ్రమలు ఉండాలని, కాలుష్యరహిత పరిశ్రమలు రావాలని మాదారం పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు. త్వరగా పరిశ్రమలను స్థాపించే విధంగా ప్రభుత్వ కృషిచేయాలని కోరుతున్నారు.

**ఐటీపార్కు ఏర్పడితేనే అభివృద్ధి: జవ్వాజీ లింగం, ఎదులాబాద్**

మాదారంలో ఐటీ పార్కు ఏర్పడితేనే చుట్టుపక్కల గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయి. మంచి పరిశ్రమలు వస్తే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది. స్థానికులకు ఉపాధి లభిస్తుంది. అధికారులు ఇప్పటికైనా చొరవ చూపి మాదారం ఐటీపార్కు వచ్చేలా చూడాలి.

**ఒక్క పరిశ్రమ ఏర్పాటు కాలేదు : నల్లోల యాదగిరి, మాజీ సర్పంచ్, మాదారం**మాదారంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని అధికారులు సర్వే నిర్వహించి, సేకరించిన భూమికి పరిహారం చెల్లించి రెండేళ్లు గడుస్తోంది. ఇప్పటి వరకు ఒక్క పరిశ్రమ ఏర్పాటు కాలేదు. ఇక్కడ ఏర్పాటు చేసే పరిశ్రమల కోసం ఎదురుచూస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు తాత్సారం చేయకుండా పరిశ్రమ ఏర్పాటుకు కృషిచేయాలి.

## కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

### పెనుగొండ మండలం సిద్ధాంతం గోదావరి రేవులో దీపారాధన

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని పంచారామ క్షేత్రాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి. శుక్రవారం తెల్లవారుజామునుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భీమవరంలోని సోమేశ్వరస్వామి ఆలయం లో మహిళలు 365 ఆవు నేతి వత్తులను వెలిగించారు. సాలగ్రామ, ఉసిరి, దానాలు చేసుకున్నారు. నవ వధువులతో కుటుంబ సభ్య లు స్వామి, అమ్మవార్లకు పసుపు, కందమొక్క, బియ్యం, జాకెట్టు ముక్కతో వాయినం అందించారు. కార్తీక చంద్ర దర్శనం చేసుకుని ఉపవాస దీక్ష విరమించారు. రాత్రి ఆలయం వద్ద జ్వాలా తోరణం వెలిగించారు. పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శిం చుకున్నారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆచంటేశ్వరుడి ఆలయం వేకువజాము నుంచి సాయంత్రం వరకు భక్తులతో పోటెత్తింది. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించుకున్నారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. పట్టిసీమ శివక్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టిసీమ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామికి బిల్వార్చన, భస్మార్చన ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిం చారు. పట్టిసీమ ఫెర్రీ రేవులో గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించారు. ఏక దీప హారతి, త్రిదీప హారతి, పంచదీప హారతి, అష్టోత్తర దీపహారతి, కుంభ హారతి , ధూప హారతి నిర్వహించారు. అనంతరం పట్టిసీమలో జ్వాలా తోరణం కార్యక్రమం నిర్వహించారు. గోదావరి హారతి కార్యక్రమంలో వేద పండితులు అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు సిద్ధాం తం వశిష్ట గోదావరి పంచ హారతులు వైభవంగా నిర్వహించారు. ఏక ముఖ, ద్విముఖ, చతుర్ధ పంచమ, కుంభ, నక్షత్ర, పూర్ణకుంభ, సర్ప హారతుల కార్యక్రమం నిర్వహించారు. పంచహారతుల సందర్భంగా గోదావరి తీరం భక్తులతో కిటకిటలాడింది. నరసాపురం గోదావరి తీరంలో వలంధర్ రేవు భక్తులతో కిటకిటలాడింది. జిల్లా నలుమూ లల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. గోదావ రిలో స్నానాలు చేసి కార్తీకదీపాలు విడిచి పెట్టారు. పలువు రు గట్టుపై నోములు నోచుకున్నారు.

## పోలీసు లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు

**ఎచ్చెర్ల, పల్లె వెలుగు న్యూస్**

ఫరీద్‌పేట గ్రామానికి చెందిన మొదల వలస చిన్నారావు (35) అనే ఆర్మీ జవాను అంత్యక్రియలు శనివారం పోలీసు లాంఛ నాలతో నిర్వహించారు. 15 ఏళ్ల కిందట ఆర్మీలో చేరిన చిన్నారావు ప్రస్తుతం రాజస్థాన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈయన రెండు రోజుల కిందట రాజస్థాన్‌లో అకాలమరణం చెందారు.

దీంతో మృతదేహాన్ని శనివారం ఉదయం స్వగ్రామానికి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, ఆర్మీ ఉద్యోగులు చిన్నారావుకు అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. చిన్నారావుకు భార్య సులోచన, కుమారుడు మోక్షిత్, కుమార్తె తేజేశ్వరి ఉన్నారు.

# నైపుణ్యాలే ఉద్యోగాలకు కీలకం

ప్రపంచ వ్యాప్తంగా 2027 నాటికి 6.9 కోట్ల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని, అదే సమయంలో 8.3 కోట్ల ఉద్యోగాలు మాయమవుతాయని ఈ మధ్య ప్రపంచ ఆర్థిక నివేదిక అంచనా వేసింది. అంటే ప్రత్యేక నైపుణ్యాలు ఉన్నవారికే ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నమాట. డిమాండ్‌కి తగిన సంఖ్యలో నిపుణులు దొరక్క అనేక సంస్థలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు లేకపోలేదు. సాంకేతిక నైపుణ్యం, వ్యక్తిగత కౌశలం మేళవించిన వారు మాత్రమే ఉద్యోగాలు దక్కించుకోగలుగుతున్నారు. వివిధ కంపెనీలు ప్రాంగణ నియామకాల్లో నైపుణ్యానికే పెద్దపీట వేస్తున్నాయి. వీటితో పోలిస్తే విద్యార్థులు పరీక్షల్లో సాధించిన మార్కులు, చేసిన ప్రాజెక్టులు, సిఫారసులను అవి పెద్దగా పరిగణనలోకి తీసుకోవడం లేదు.దేశవ్యాప్తంగా ఏటా కొత్తగా పట్టాలు పుచ్చుకుని దాదాపు 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉపాధి వేటలో పడుతున్నారు. వీరిలో చాలా మందికి ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు ఉండడం లేదనేది నిజం. భారతీయ యువతలో దాదాపు సగం మందికి వివిధ రంగాలకు అవసరమైన కనీస నైపుణ్యాలు కూడా లేవని యునెస్కో తన నివేదికలో పేర్కొన్నది. భారతదేశ నైపుణ్యాల నివేదిక- 2022 సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఇంజనీర్లకు సంబంధించిన జాతీయ ఉపాధి అవకాశాల నివేదిక%-%2019 అయితే దేశంలో వివిధ సాంకేతిక కోర్సులు పూర్తిచేసిన వారిలో 80 శాతం మంది విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థలో ఏ ఉద్యోగమూ చేయడానికి అర్హులు కారని తేల్చేసింది. ముఖ్యంగా ప్రపంచస్థాయి ఉద్యోగాలను అందిపుచ్చుకోవడానికి అవసరమైన డిజిటల్ నైపుణ్యాలు ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొరవడుతున్నాయని అది విశ్లేషించింది. దీనిని బట్టి ప్రజలకు, ముఖ్యంగా యువతరానికి, ఉన్నతస్థాయి విద్య, నైపుణ్యాలను అందించిన దేశాలు మాత్రమే మానవ వనరులను శక్తివంతమైన మూలధనంగా మలుచుకుని ఆర్థికశక్తిగా ఎదుగుతాయని అర్థమవుతుంది.

ఇండియాలో విభిన్న రంగాల్లో పది కోట్ల ఉద్యోగాలు అందుబాటులో ఉన్నా- వాటిని చేజిక్కించుకోగలిగే నైపుణ్యం ఉన్న యువత కరువైందని అఖిల భారత సాంకేతిక విద్యామండలి గతంలోనే ఆవేదన వ్యక్తపరిచింది. జపాన్, జర్మనీ, బ్రిటన్, దక్షిణ కొరియా వాటి దేశాలు యాభై శాతానికి పైగా శ్రామిక శక్తికి వ్యవస్థాగతంగా మేలైన ఉపాధి శిక్షణ అందిస్తున్నాయి. దేశీయంగా అది ఐదు శాతానికి మించడం లేదు. అందుకే మన దగ్గర ఉన్నత విద్య అభ్యసించినవారు ఉన్నా వారూ చిన్నాచితకా పనులతో జీవితాలను భారంగా వెళ్లదీస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే%-% తుఫానులు, వరదల లాంటి ప్రకృతి విపత్తుల కంటే రాష్ట్రానికి పెనుముప్పు రాబోతున్నది నిరుద్యోగంతోనే. గత ప్రభుత్వ నిర్వాకం వలన రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది యువత ఉపాధి కోసం వివిధ రాష్ట్రాలకు తరలిపోతున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి "నైపుణ్య కళాశాలల్లో అంతర్జాతీయ శిక్షణ ఇస్తాం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కోర్సులు రూపొందిస్తాం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాం, అందుకు తగినట్లు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకుంటాం" అంటూ నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలో చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. అంతర్జాతీయ ప్రమాణాలు అంటూ తన హయాంలో మాటలు మాత్రమే చెప్పిన మాజీ సీఎం జగన్‌రెడ్డి కనీసం నైపుణ్య కళాశాలలకు భవనాలనే నిర్మించలేక నిధులు లేవంటూ చేతులెత్తేశారు. మరోపక్క అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను మూసివేసి నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని దూరం చేశారు. 2016%-%-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మూడేళ్ళలో 2,72,198 మందికి శిక్షణ ఇస్తే, వారిలో 64,444 మంది ఉద్యోగాలు సంపాదించారు. అదే జగన్‌రెడ్డి హయాంలో నాలుగున్నరేళ్లలో 2019%-%-24 మధ్య 83,273 మంది శిక్షణ పొందితే, 21,270 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించారు. చంద్రబాబు గారు నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిన తర్వాత 2016 నుండి 2019 వరకు ఏటా ఆంధ్రప్రదేశ్ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. నైపుణ్య గణన గురించి గొప్పలు చెప్పిన జగన్ ప్రభుత్వంలో ఒక్కసారి కూడా ఏపీకి మొదటి స్థానం లభించిన దాఖలాలు లేవు. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించినందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థకు 2018లో జాతీయ పురస్కారం కూడా లభించింది. దీన్ దయాళ్ గ్రామీణ కౌశల్ కింద నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి కల్పించడంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. 2017%-%-18లో 17,292 మంది గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వగా 10,923 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి. అదే సమయంలో జిల్లాకు ఐదు చొప్పున ఎంపిక చేసి, 65 కళాశాలల్లో బీఎస్సీ వారికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు అవసరమయ్యే శిక్షణ ఇచ్చారు. తర్వాత మరో 525 కళాశాలల్లో ఆంగ్ల భాష వ్యక్తీకరణ వంటి కోర్సులను నిర్వహించారు. వీటి మూలంగా 4,176 మందికి టీసీఎస్, ఇన్ఫోసిస్, క్యాప్ జెమినీ, విప్రో లాంటి సంస్థల్లో ఉద్యోగాలు లభించాయి. ఇది 2014%-%-19 మధ్య టీడీపీ సాధించిన ఘనత. ఆ తర్వాత వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వ నిర్వాకం వలన రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక అల్లాడిపోయారు.

జీడీపీ మెరుపులకు సమాంతరంగా జన జీవితాల్లోనూ వెలుగులు నిండాలంటే- ఉపాధి సహిత అభివృద్ధి విధానాలను ప్రభుత్వాలు అనుసరించాలి. పాఠశాల స్థాయి నుంచే విద్యలో వృత్తి శిక్షణను అంతర్భాగం చేయాలి. తయారీ, ఆరోగ్య సేవలు, పునరుత్పాదక ఇంధన వనరులు, నిర్మాణం, రవాణా, చిల్లర విపణి, బీమా, పర్యాటకం, ఫొటోగ్రఫీ, బ్యాంకింగ్ రంగాల్లో భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు అందిరానున్నాయి. వాటిని ఒడిసిపట్టుకునే విధంగా నవతరాన్ని ముందుకు నడిపించాలి. వీటిలో మన యువతను తీర్చిదిద్దుకోవాలి. ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే విద్యను దేశ యువతకు అందించాలి. భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించే కృత్రిమ మేధ, రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ, డేటా సైన్స్ వంటి అధునాతన కోర్సులను ప్రవేశపెట్టాలి. నైపుణ్య విద్యకు పాఠశాల స్థాయిలోనే పునాది వేయాలి. ప్రపంచీకరణ యుగంలో నైపుణ్య శిక్షణే ఆర్థికాభివృద్ధికి సోపానం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి యువత వలసలు పోకుండా స్థానికంగానే ఉండి ఆర్థికంగా నిలదొక్కుకునే ఏర్పాటు చేస్తుండడం అభినందనీయం. ఈ క్రమంలో పరిశ్రమల అవసరాలు, యువత నైపుణ్యాల నడుమ అంతరాలను గుర్తించేందుకు కూటమి ప్రభుత్వం 'నైపుణ్య గణన'కు సిద్ధమౌవుతుండడం ఆహ్వానించదగ్గ విషయం.

# ఏమిటీ మతలబు..?

అనంతపురం క్రైం,

నగరపాలికలో అడ్డగోలు వ్యవహారాలు ఎక్కువగానే జరుగుతున్న బహరంగ విమర్శలు ఉన్నాయి. తాజాగా నగరపాలిక కమిషనర్ కొన్ని రోజుల క్రితం రూ.14లక్షలకు చెక్కు ఇచ్చారు. కానీ ఆ డబ్బు జమ చేయవద్దని కమిషనర్ చెప్పడం చర్చనీయాంశంగా మారింది. ఒత్తిళ్లతో నగర కమిషనర్ ఆ పనిచేశారా..? లేక ఏదైనా మతల బుందా..?అనేది అంతుబట్టడం లేదు. గత ప్రభుత్వంలో కుక్కల నియంత్రణ (ఏబీసీ), యాంటీ రాబిస్ వ్యాక్సినేషన కోసం రాష్ట్ర వ్యాప్తంగా రాజస్థాన రాష్ట్రంలోని జైపూర్‌కు చెందిన సం తులన జీవ్ కళ్యాణ్ అనే సంస్థ టెండరు దక్కించుకుంది. నగరపాలికలో కుక్కలను పట్టింది. ఈ ప్రక్రియను పశుసంవర్థక శాఖకు అనుసంధానం చేశారు. కొన్ని కుక్క లను పట్టి ఆపరేషన చేశామని, వ్యాక్సినేషన వేశామని సంస్థ చెప్పుకొచ్చింది. అందుకు సంబంధించి కొన్ని రోజుల క్రితం రూ.14లక్షల చెక్కును అందజేశారు. దీనిపై ప్రస్తుతం వివాదం రేగుతోంది.

నగరపాలిక పరిధిలో కుక్కల నియంత్రణ కోసం సంతులన జీవ్ కళ్యాణ్ ఏజెన్సీ నగరానికి వచ్చింది. గుత్తి రోడ్డులోని డంపింగ్‌యార్డు ఆవరణలో ప్రత్యేకం గా షెడ్డు నిర్మించి, అందులో కుక్కల నియంత్రణ, వ్యాక్సినేషన కార్యక్రమం చేపట్టారు. 2023లో టెండరు దక్కించుకున్న ఈ ఏజెన్సీ నగరపాలికలో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆ కార్యక్రమం చేపట్టింది. అయితే గుట్టు గా చేస్తున్నారనే ఆరోపణలు వినిపించాయి. 2500 కుక్కలకు ఆపరేషన చేసినట్లు ఆ సంస్థ చెప్పుకొచ్చిం ది. ఆ మేరకు రూ.40లక్షలకు బిల్లులు పెట్టారు. అ యితే తొలుత 976 కుక్కలకు రూ.1500 చొప్పున రూ.14,64,400కు బిల్లు సిద్ధం చేయడంపైనా అను మానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి ఇంజనీరిం గ్ విభాగం నుంచే బిల్లు వెళ్లాలి. కానీ హెల్త్ విభాగం నుంచి వెళ్లింది. ఎఫ్1 నుంచి వెళ్లిన ఆ ఫైల్ శానిటరీ ఇనస్పెక్టర్లు, ఎంహెచఓ ద్వారా నేరుగా అప్పటి కమిషనర్‌కు చేరిది. ఈ యేడాది జూనలో ఆ ఫైల్‌పై అప్పటి కమిషనర్ మేఘస్వరూప్ సంతకం చేసి అప్రూవల్ ఇచ్చినా పేమెంట్ చేయించలేదు. తరువాత వచ్చిన కమిషనర్ పీవీవీఎస్ మూర్తి ఆ ఫైల్‌ను పూర్తిగా పక్కన పెట్టేశారు.

**చెక్కు ఇచ్చారు... పేమెంట్ వద్దన్నారు**

నగర కమిషనర్ జనరల్ ఫండ్ నుంచి రూ.14,34,720 చెక్కును ఆ ఏజెన్సీకి అందజేశారు. ఇక్కడ కమిషనర్ చెక్కు రూపంలో ఇవ్వడంపైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవంగా సీఎఫ్ఎం ఎస్‌లో బిల్లు పెట్టాలి. అత్య వసర పనులైన వాటర్ వర్క్స్ లాంటి పనులకు తప్ప మిగిలినవాటికి చెక్కు లివ్వరని నగరపాలిక వర్గాలు చెబుతున్నాయి. మరి కమిషనర్‌పై ఒత్తిళ్లు పనిచేశాయా..?లేక ఎవరైనా అమ్యామ్యాలకు పాల్పడి కమిషనర్‌ను బురిడీ కొట్టిం చారా..?అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆ రూ.14లక్షలతో పాటు మిగిలిన బిల్లులు చేయించుకు నే క్రమంలో కొందరికి డబ్బులిచ్చారనే ఆరోపణలు వి నిపిస్తున్నాయి. ఈ నెల 12 మేయర్ చాంబర్‌లో ఇంజ నీర్లతో జరిగిన సమావేశంలో మేయ ర్, డిప్యూటీ మే యర్ దీనిపై కమిషనర్‌తో వాదనకు దిగారు. రూ.14 లక్షల చెక్కు ఎందుకిచ్చారని వారు ప్రశ్నించగా, ని బంధనల మేరకే ఇచ్చానని కమిషనర్ సమాధానమి చ్చారు. కౌన్సిల్‌లో లేవనెత్తుతామని వారనగా...తాను తన స్టాండ్‌పై ఉంటానన్నారు. కానీ విచిత్రంగా అదే రోజు కమిషనర్ సంబంధిత బ్యాంకు మేనేజర్‌కు ఆ చెక్కు ద్వారా జరిగే పేమెంట్‌ను ఆపాల ని లేఖ రాయడం గమనార్హం. ఇది హాట్ టాపిక్‌గా మారింది.

**నిబంధనల మేరకే...- నాగరాజు, కమిషనర్**

నిబంధనల మేరకే సంతులన జీవ్ కళ్యాణ్ ఏజెన్సీ వారికి రూ.14లక్షల చెక్కు అందజేశాం. అందులో ఎలాంటి తప్పు లేదు. అయితే స్టాప్ చేయమని బ్యాంకు వారిని కోరాం. విచారించి ఇస్తామని ఏజెన్సీ వారికి చెప్పాం. మిగిలిన విషయాలు సందర్భం వచ్చినప్పుడు చెబుతాం.

# మహాత్ముడిని మనకిచ్చిన 'ఫీనిక్స్'

సరిగ్గా నూట ఇరవై సంవత్సరాల క్రితం మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ దక్షిణాఫ్రికాలోని దర్బన్ నౌకాశ్రయానికి 14 మైళ్ల దూరంలో దాదాపు 100 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. ఈ భూస్వామ్యానికి పూర్వం ఆయన తన మొదటి మూడున్నర దశాబ్దాల జీవితమంతా పూర్తిగా పట్టణ ప్రదేశాలలోనే నివసించారు : పోర్‌బందర్, రాజ్‌కోట్ లాంటి చిన్న పట్టణాలలోను, దర్బన్, జోహన్నెస్‌బర్గ్ లాంటి పెద్ద పట్టణాలలోను, లండన్, బొంబాయి లాంటి మహానగరాలలోను మాత్రమే ఆయన ఉన్నారు. ఈ పట్టణ, నగర వాసాలలో గాంధీ కార్యకలాపాలు మేధో శ్రమ%-% వివేచన, విలేఖనం, (న్యాయస్థానంలో తన కక్షిదారుల తరపున) వాదనకే పరిమితమయ్యాయి. హెన్రీ పోలక్ అనే స్నేహితుడు తనకు కానుకగా ఇచ్చిన జాన్ రస్కిన్ పుస్తకం '%ఖత్‌శీ ఽష్ట్రఅం ఞాఖ్‌%' పఠనం ఆయన జీవితాన్ని ఒక మేలు మలుపు తిప్పింది. రస్కిన్ భావాల స్ఫూర్తితో, దైనందిన జీవితంలో కనీసం కొంత సమయాన్ని తన చేతులతో పనిచేసే మట్టి మనిషిగా జీవించాలని గాంధీ నిర్ణయించుకున్నారు. 'ఇండియన్ ఒపీనియన్' అనే బహుభాషా వార్తా పత్రికను కూడా ఆయన ప్రారంభించారు. దక్షిణాఫ్రికాలో స్థిరపడిన భారతీయుల ఆశలు, ఆకాంక్షలు, భయాందోళనలను వ్యక్తం చేసేందుకు ఉద్దేశించిన పత్రిక అది.

గాంధీ తాను కొనుగోలు చేసిన స్థిరాస్థికి, చేరువలోనే ఉన్న రైల్వే స్టేషన్ పేరిట ఫీనిక్స్ ఫామ్ అని పేరు పెట్టారు. ఫీనిక్స్ ఫామ్ 120వ వార్షికోత్సవం సందర్భంగా దక్షిణాఫ్రికా విదుషీమణి ఉమా ధూపేలియా %-%మెస్‌ధ్రియె ఆ సెటిల్‌మెంట్ (కొత్తగా ఏర్పడిన గ్రామం) చరిత్ర (%+ఖఅస్ట్రఅ%'%ం ఞాటతీఅఖ్ఖఅ ఞావస్ట్రుఖ్ఖఎ: ఞ్రష్ట్రశీవఅఅఇ ఞావ్‌శ్రీవఎవత్ 1904 ౯శీ% 2024)ను ప్రచురించారు. ఫీనిక్స్ ఫామ్ మొదటి పదేళ్ల (దక్షిణాఫ్రికాలో గాంధీ నివసించిన చివరి పది సంవత్సరాలు) చరిత్ర గురించి విపుల కథనంతో ఆ పుస్తకం ప్రారంభమవుతుంది. ఆ తరువాత తొమ్మిది అధ్యాయాలలో, గాంధీ శాశ్వతంగా భారత్‌కు తిరిగి వచ్చిన తరువాత ఫీనిక్స్ చరిత్రను తెలియజేసే (ఎంపిక చేసిన) లేఖలను తన వివరణలు, వ్యాఖ్యలతో ఉమా ప్రతిభావంతంగా నివేదించారు. ప్రస్తుతం ఫీనిక్స్ స్థితిగతుల గురించిన భరతవాక్యంతో ఆ ఆసక్తికరమైన పుస్తకం సమాప్తమవుతుంది.

జోహన్నెస్‌బర్గ్‌లోని ఒక శాకాహార భోజనశాలలో గాంధీకి పరిచయమై, ఆ తరువాత ఆప్తమిత్రుడు అయిన ఆల్బెర్ట్ వెస్ట్ అనే ఒక ఇంగ్లీష్ జాతీయుడి గురించి ఉమ సముచిత ప్రాధాన్యంతో రాశారు. ఇండియన్ ఒపీనియన్ నిర్వహణలోను, ఫీనిక్స్ సెటిల్‌మెంట్‌ను ఒక స్వతస్సిద్ధ, సమకాలీన సామాజిక సమూహంగా రూపొందించడంలో కీలక పాత్ర వహించారు. దైనందిన కార్యకలాపాలలో ఒకటిగా గాంధీ ప్రవేశపెట్టిన సర్వ మత ప్రార్థనల గురించి వెస్ట్ ఇలా వ్యాఖ్యానించారు: 'హిందువులు, ముస్లింలు, పార్సీలు, క్రైస్తవులు భక్తిగీతాలు ఆలపించి, తమ మత గ్రంథాలలోని ఉపదేశాలను వివిధ భాషలలో చదివేవారు. ఇది సార్వజనీన సామూహిక ఆరాధనకు అద్వితీయ ఉదాహరణ. ఈ ప్రార్థనా సమావేశంలో ఏ నిర్దిష్ట మతానికి ఇతర మతాల కంటే కించిత్ ఎక్కువ ప్రాధాన్యం లభించదు. సత్యం, ప్రేమను భగవంతుని సర్వవ్యాపక గుణ విశేషాలుగా అంగీకరించడమే ఆ ఉమ్మడి ప్రార్థనలు'.

1914లో గాంధీ భారత్‌కు తిరిగి వచ్చేసిన తరువాత ఫీనిక్స్ ఆశ్రమాన్ని కొనసాగించేందుకు వెస్ట్ చాలా పాటుపడ్డారు. ఫీనిక్స్ పునరుద్ధరణకై 1917లో గాంధీ తన రెండవ కుమారుడు మణిలాల్‌ను దక్షిణాఫ్రికాకు పంపించారు. ఉమా ధూపేలియా ఇలా రాశారు: 'జీవితంలో ఒక సమున్నత లక్ష్యాన్ని కనుగొనేందుకు, దాని పరిపూర్తికి అంకితమయ్యేందుకు ఫీనిక్స్ మణిలాల్‌కు ఒక అవకాశాన్ని కల్పించింది'. 1919 డిసెంబర్‌లో మణిలాల్ తన తండ్రికి రాసిన ఒక లేఖలో ఇలా పేర్కొన్నారు: 'ఇప్పుడు భారత్‌కు రావడం ఒక సౌఖ్యదాయక విషయంగా నేను భావించడం లేదు. ఇక్కడే నేను మరింత మనశ్శాంతితో పనిచేసుకుంటూ జీవించదలుచుకున్నాను. కనుక ఇక్కడే ఉండిపోయి ఇండియన్ ఒపీనియన్‌ను నిర్వహిస్తూ అధ్యయన వ్యాపకాలలో మునిగిపోవాలని నిర్ణయించుకున్నాను. అయితే నేను భారత్‌కు రావాలని మీరు అభిలషిస్తే దాన్ని నెరవేర్చేందుకు సంసిద్ధంగా ఉన్నాను'.

ఫీనిక్స్ ఫామ్ బాధ్యతలు చేపట్టిన తరువాత దాని నిర్వహణ వ్యయాలకు తోడ్పడేందుకు గాను చెరకు, మొక్కజొన్న పంటల సాగును మణిలాల్ ప్రారంభించారు. మహారాష్ట్రలోని అకోలాకు చెందిన సుశీలా మఘ్రవాలాను 1927లో మణిలాల్ వివాహం చేసుకున్నారు. వారిది ఆదర్శ దాంపత్యం. ఇరువురూ ఉత్తమ జీవన సహచరులు. ఫీనిక్స్ ఫామ్ నిర్వహణలోను, ఇండియన్ ఒపీనియన్‌ను నడపడంలోను సుశీల కీలకపాత్ర వహించారు. 'సతీమణిగా, మాతృమూర్తిగా, పత్రిక ముద్రాపకురాలుగా ఆమె తన పాత్రలను ఎంతో నైపుణ్యంతో సమతుల్యపరిచారు' అని ఉమా వ్యాఖ్యానించారు. మణిలాల్%-%సుశీల మనవరాలే ఉమా ధూపేలియా. అయితే ఈ పుస్తకంలోను, వేరే రచనలలోను ఆమె వ్యాఖ్యలు, అభిప్రాయాలు కుటుంబ ప్రేమను కాకుండా వృత్తి నిబద్ధ చరిత్రకారుడి దృక్కోణాన్నే ప్రతిబింబిస్తాయి.

గాంధీ సంపాదకత్వంలో వలే, ఆయన కుమారుడి సారథ్యంలో కూడా ఇండియన్ ఒపీనియన్ దక్షిణాఫ్రికా భారతీయుల వ్యవహారాలు, భారత్‌లో ప్రధాన పరిణామాలకు సంబంధించిన వార్తలు, వ్యాఖ్యల కలగలుపుగా ఉండేది. అయితే ముద్రణా వ్యయాలు పెరిగిపోవడం, చందాదారులు తగ్గిపోవడంతో పత్రికను కొనసాగించడం తలకు మించిన భారమై పోయింది. 1938లో మణిలాల్ తన స్నేహితుడు బాబర్ చావ్దాకు ఇలా రాశారు:

'ఇండియన్ ఒపీనియన్'ను కొనసాగించేందుకుకై తలా 25 పౌండ్ల చొప్పున ఆర్థిక సహాయమందించాలని 200 మంది దక్షిణాఫ్రికా భారతీయులకు విజ్ఞప్తి చేశాను. ఈ సహాయమందకపోతే ఇండియన్ ఒపీనియన్ కొనసాగవలసిన అవసరం లేదని నేను భావించకతప్పదు. అదే జరిగితే పత్రికను మూసివేసి భారత్‌కు తిరిగి వెళ్లిపోతాను'. సెప్టెంబర్ 1942లో క్విట్ ఇండియా ఉద్యమం, బ్రిటిష్ పాలకులు దానిని అణచివేసిన తీరుతెన్నులపై ఒక ప్రత్యేక సంచికను ప్రచురించడానికి మణిలాల్ పూనుకున్నారు. పత్రిక కవర్‌పై సముచిత బొమ్మను సృజించగల చిత్రకారుడిని సూచించమని చావ్దాను ఆయన అడిగారు. బొమ్మ ఎలా ఉండాలో కూడా మణిలాల్ సూచించారు: చిత్ర నేపథ్యంలో భారతదేశ రేఖాపటం ఉండాలి. దానిలో భారతమాత శృంఖలాలలో ఉన్నట్టు చూపించాలి. కుడివైపు బ్రిటన్ రేఖాపటం ఉండాలి. దాని నుంచి ప్రజ్వరిల్లుతున్న మంటలు భారత్‌ను చుట్టు ముట్టుతున్నట్టు చూపించాలి. ఆ మంటలపై సామ్రాజ్యవాదం అని రాసి ఉండాలి. ఆకాశం నుంచి ఐదుగురు కీర్తి శేషులు అయిన దేశభక్తులు బాల్‌గంగాధర్ తిలక్, దాదా భాయి నౌరోజీ, రవీంద్రనాథ్ టాగోర్, అబ్బాస్ త్యాబ్జీ, మహదేవ్ దేశాయిలు ప్రస్తుతం కారాగారంలో ఉన్న దేశ భక్తులపై పువ్వులు జల్లుతుండడాన్ని దృశ్యమానం చేయాలి'.

1948లో దక్షిణాఫ్రికాలో నేషనల్ పార్టీ అధికారంలోకి వచ్చింది. జాతి వివక్ష విధానాన్ని మరింతగా ప్రోత్సహించింది, కఠినంగా అమలుపరిచింది. ఆగస్టు 1951లో మణిలాల్ జాతి వివక్షను తీవ్రంగా ఆక్షేపిస్తూ ప్రధానమంత్రి డి.ఎఫ్. మలాన్‌కు ఇలా రాశారు: 'మీ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి చర్యా యూరోపియనేతరులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. యూరోపియనేతరుల పట్ల మీ ప్రభుత్వ విద్వేషానికి చిహ్నాలుగా ఆ చర్యలు కనిపిస్తున్నాయి.. అపార్థీడ్ (జాతి వివక్ష) విధానం ఈ దేశ యూరోపియనేతర పౌరుల ఆర్థిక, రాజకీయ హక్కులను కాలరాచివేయడమే కాకుండా వారు భగవంతుడి సంతానంగా తమ వ్యక్తిత్వాన్ని, ఆధ్యాత్మిక అస్తిత్వాన్ని పరిపూర్ణంగా వికసింప చేసుకునే అవకాశాలను నిరాకరిస్తుంది. రాజకీయాలలోకి రాక ముందు క్రైస్తవ మతాచార్యుడుగా ఉన్న మీరు భగవంతుని బోధనల నేపథ్యంలో మీ ప్రభుత్వ విధానాలను పునః పరిశీలించి సముచిత నిర్ణయం తీసుకోవాలి'. రెండు సంవత్సరాల అనంతరం జాతి వివక్షకు వ్యతిరకంగా ఒక పౌర ప్రతిఘటన ఉద్యమంలో పాల్గొన్నందుకు అరెస్టయిన మణిలాల్ నెల రోజులకు పైగా కారాగారవాసం చేశారు.

మణిలాల్ 1956లో మరణించారు. సుశీల మరో ఐదు సంవత్సరాల పాటు ఇండియన్ ఒపీనియన్‌ను కొనసాగించి ఆగస్టు 1961లో ఆ పత్రిక ప్రచురణను శాశ్వతంగా నిలిపివేశారు. తదుపరి సంవత్సరాలలో ఆమె కుమార్తె ఎలా, అల్లుడు మేవా అత్తగారితో పాటు ఫీనిక్స్ ఫామ్‌లోనే ఉండేవారు. ఈ ఇరువురూ జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీలంగా ఉండేవారు. నిత్యం పోలీసు వేధింపులకు గురవుతుండేవారు. మణిలాల్, సుశీల రాసిన లేఖలలో ఆనాడు దక్షిణాఫ్రికాలోని భారతీయుల వ్యవహారాలలో ప్రధానపాత్ర వహించిన ఉదారవాద రాజనీతిజ్ఞుడు వి.ఎస్ శ్రీనివాసశాస్త్రి, ప్రభవిస్తున్న యువ కమ్యూనిస్టు డాక్టర్ యూసుఫ్ దాదూ గురించి ఆసక్తికరమైన ప్రస్తావనలు ఉన్నాయి. భార్యాభర్తలిరువురు ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించిన ఒక ప్రముఖుడు నవలా రచయిత అలన్ పేటన్. తన స్నేహితుడు మణిలాల్ మరణానంతరం ఫీనిక్స్ ఫామ్ నిర్వహణలో సుశీలకు కీలక సహాయసహకారాలను ఆయన సమకూర్చారు.1985లో ఫీనిక్స్ ఫామ్ పరిసరాలలో తీవ్ర హింసాకాండ చోటుచేసుకున్నది. పోలీసుల చేతుల్లో ఒక నల్లజాతి ఉద్యమకారుడు మరణించడమే ఆ హింసాకాండకు దారి తీసింది. దీంతో ఫీనిక్స్ సెటిల్‌మెంట్ వాసులు అక్కడి నుంచి వెళ్లిపోవడం ప్రారంభమయింది. ఫీనిక్స్‌లోని గాంధీ గృహం కిటికీలను ధ్వంసం చేశారని, ఆయన జీవితానికి సంబంధించిన ఫోటోలు అన్నిటినీ బయటకు విసిరివేసి వాటిని తొక్కివేసి పూర్తిగా రూపుమాపారని ఒక పత్రికా వార్త వెల్లడించింది. ఒకప్పుడు పాడిపంటలతో, నాగరిక విలువలను ఔదలదాల్చిన సంస్కారవంతులతో వర్ధిల్లిన ఫీనిక్స్ ఫామ్ కబ్జాదారుల పాలయింది. ఫీనిక్స్ విధ్వంసం సుశీలను సహజంగానే అమితంగా కృంగదీసింది. 1988లో ఆమె మరణించారు. ఇరవై సంవత్సరాల అనంతరం ఆమె కుమార్తె ఎలా (దక్షిణాఫ్రికా బహుళ జాతుల తొలి పార్లమెంటు సభ్యురాలు) నన్ను తన కారులో ఫీనిక్స్ ఫామ్‌కు తీసుకువెళ్లారు. గాంధీ వ్యవస్థాపించిన వంద ఎకరాలకు పైగా ఫీనిక్స్ ఫామ్ నేను సందర్శించిన నాటికి కేవలం మూడు ఎకరాల స్థిరాస్తిగా మిగిలిపోయి ఉన్నది. దక్షిణాఫ్రికాలో గాంధీ జీవితానికి సంబంధించిన ఫోటోలు, ఇతర వివరాలతో అక్కడ ఒక మ్యూజియం ఉన్నది. ఒకప్పటి వైభవాన్ని కోల్పోయినప్పటికీ ఆ మ్యూజియం ఇప్పటికీ సందర్శకులకు స్ఫూర్తిదాయకంగానే ఉన్నది.గాంధీ నెలకొల్పిన ఐదు ఆశ్రమాలలో ఫీనిక్స్ ఫామ్ మొదటిది. ఆ తరువాత దక్షిణాఫ్రికాలోనే టాల్‌స్టాయ్ ఫామ్‌బీ భారత్‌కు తిరిగివచ్చిన తరువాత అహ్మదాబాద్‌లో కొచ్రాబ్, సబర్మతిబీ మహారాష్ట్రలోని వార్ధా సమీపంలో సేవాగ్రామ్ ఆశ్రమాన్ని ఆయన వ్యవస్థాపించారు. ఫీనిక్స్ ఫామ్ మిగతా అన్ని ఆశ్రమాలకు ఒరవడి అయింది. సర్వ మతాల, సకల జాతుల, సమస్త కులాల ప్రజల పరస్పర సహజీవనానికి ఆ ఆశ్రమాలు అన్నీ ఆలవాలంగా ఉండేవి. గాంధీ ఆశ్రమాలలో, మేధోశ్రమకు సమున్నత విలువ ఇచ్చినట్టుగానే భౌతిక శ్రమకూ ప్రాముఖ్యత ఉండేది. ఫీనిక్స్ ఆశ్రమంలోనే గాంధీ తన తొలి వార్తాపత్రిక ఇండియన్ ఒపీనియన్‌ను ముద్రించేవారు. గాంధీ ఆశ్రమాలకు ఫీనిక్స్ ఎలా ఒరవడి అయిందో భారత్‌లో ఆయన సమస్త పాత్రికేయ వ్యాసంగాలకు ఇండియన్ ఒపీనియన్ అలా ఒక మార్గదర్శిగా ఉండేది. ఫీనిక్స్ ఆశ్రమం లేనిపక్షంలో మనకు మహాత్ముడు ఉండేవారే కాదు. ఉమా ధూపేలియా తన పుస్తకంలో ఫీనిక్స్ సెటిల్‌మెంట్ సమున్నత చరిత్రకు మళ్లీ ఒక స్ఫూర్తిదాయక సజీవత్వం కల్పించారు.

## అందరి జీవితాలు అలాగే తగలబడ్డాయి..

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్( %బాబతీఅ జ్ఞుస్తుఅఖుఎష్ట%) , 'పూరి మ్యూజింగ్స్' ( %బాబతీఅ జ్ఞుస్తుఅఖుఎష్ట వీబంఅఅస్త్రం%) పేరుతో వివిధ అంశాలపై తన అభిప్రాయాలు చెబుతుంటారు. తాజాగా 'అన్‌హ్యాపీనెస్' అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా కాకి కథ చెప్పారు. "ఒక కాకి, చెట్టు మీద కూర్చొని ఏడుస్తుంది. అదే చెట్టు కింద కూర్చొన్న సాధువులు 'ఎందుకు ఏడుస్తున్నావు' అని అడిగారు. అప్పుడు కాకి, 'నేను నల్లగా ఉంటాను. ఎవరూ నన్ను పెంచుకోరు. ముద్దు చేయరు. నన్ను ప్రేమించే వాళ్లే లేరు. ఏ ఇంటి మీద వాలినా కర్రతో కొడుతున్నారు. నా మీద నాకే చిరాకేస్తోంది స్వామీ. ఈ ప్రపంచంలో అందరూ బాగానే ఉన్నారు. నా జీవితమే ఇలా ఏడ్చింది' అని అన్నది. 'ఎవరు బాగున్నారు' అని అడిగాడు సాధువు. 'అదిగో అక్కడ హంసను చూడు స్వామీ. ఎంత అందంగా పుట్టిందో' అన్నది. 'ఒకసారి వెళ్లి ఆ అందమైన హంస ఆనందంగా ఉందో లేదో కనుక్కో' అన్నాడాయన. "కాకి వెళ్లి హంసను కలిసింది. అప్పుడు హంస 'నాదీ ఒక అందమేనా? నా బొంద. తెల్ల సున్నం కొట్టి దేవుడు ఇక్కడ పడేశాడు. ఒంటి మీద ఒక రంగు లేదు. ఎప్పుడూ ఈ కొలనులో తిరుగుతూ బతకాలి. నాదీ బతుకేనా. ఆ మఖావూ (చిలుక)ను చూడు రంగు రంగులతో ఎలా పుట్టిందో 'అని హంస ఏడ్చింది.

కాకి వెళ్లి మఖావూను కలిసింది. 'ఇంత అందంగా పుట్టావు కదా సంతోషంగా ఉన్నావా' అని అడిగింది. 'నేను అందంగా పుట్టడమే నాకు శాపమైంది. ఈ దుర్మార్గపు మనుషులు నన్ను పంజరంలో పెడుతున్నారు. అది ఎంత నరకమో నీకేం తెలుసు. నేను ఎగరలేను. ఎక్కడికీ వెళ్లలేను. జీవితాంతం జైలులో బతకాలి. నా కంటే నెమలి జీవితం బెటర్' అనుకుంటూ అదీ ఏడ్చింది. ఆఖరికి కాకి వెళ్లి నెమలి దగ్గరకు వెళ్లింది. అప్పుడు నెమలి... 'నన్ను ఈ జూలో పడేశారు. రోజూ టూరిస్టులు రావడం నాతో ఫొటోలు దిగడం, పురి విప్పమని ఒకటే టార్చర్ పెడుతున్నారు. అందరూ సెల్ఫీలు దిగుతున్నారు. ఏ మూడ్ లేకుండా ఎందుకు పురి విప్పాలి. ఒసేయ్ కాకి, నీ జీవితమే బాగుంది. ఎవరూ నిన్ను ప్రేమించరు. పట్టించుకోరు. నీ ఇష్టం వచ్చినట్లు బతుకుతావు. కడుపునిండా తింటావు. ఎగురుతావు. ఇంతకన్నా ఏం కావాలి. నిన్ను చూస్తే అసూయగా ఉంది' అని అన్నది నెమలి. ఆ మాటలు విని కాకి షాక్ తింది. పక్కవాడి జీవితం మనకంటే బాగుందని అనుకుంటాం. డబ్బు ఉన్నవాడు మనకంటే బాగా బతుకుతున్నాడని అనుకుంటాం. ఏమీ కాదు. ఇక్కడ అందరి జీవితాలు అలాగే తగలబడ్డాయి. అందరినీ పుట్టించిన దేవుడు హ్యాపీగా ఉన్నాడో లేదో తెలియదు. ఎవడి కష్టాలు వాడివి. ఆ కాకిలాగా మనల్ని ఎవరూ ప్రేమించకపోతే ఇంకా అదృష్టం. ఇంకా ఆనందంగా బతుకుతాం" అంటూ పూరి చెప్పారు.

## వర్మకు నోటీసులు.. స్పిరిట్ అప్‌డేట్ ఇచ్చిన దర్శకుడు

దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై ఏపీలోని పలు పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే! విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు వర్మకు నోటీసులు పంపారు. తాజాగా సినిమాటిక్ ఎక్స్‌పో కార్యక్రమానికి హాజరైన ఆయన పలు అంశాలపై మాట్లాడారు. పోలీసులు ఇచ్చిన నోటీసులుపై విలేకరులు ప్రశ్నించగా, సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారు.

ఇదే ఎక్స్‌పోలో పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా ప్రభాస్‌తో తీయబోతున్న 'స్పిరిట్' (%జూఅతీత్%) చిత్రం గురించి మాట్లాడారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రాన్ని త్వరలోనే మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. ఇప్పటివరకూ తన సినిమాల్లో సీజీ షాట్స్ పెద్దగా వాడలేదని, 'యానిమల్' కోసం కొద్దిగా మాత్రమే వాడినట్లు తెలిపారు. భవిష్యత్‌లో తన సినిమాల్లో వీఎఫ్‌ఎక్స్‌ను భాగం చ్టేసలా ప్రయత్నిస్తానని అన్నారు. సంక్రాంతికి 'స్పిరిట్' అప్‌డేట్ ఇస్తారా?, కొరియన్ నటుడు డాన్‌లీ మీ మూవీలో ఉన్నారా? అని వరుసగా ప్రశ్నలు ఎదురు కాగా, అన్నింటికీ సమాధానం త్వరలోనే చెబుతానని, అభిమానులకు ఊపిరాడకుండా అప్‌డేట్స్ ఇస్తాని అన్నారు.

## పవన్ కల్యాణ్‌పై బన్నీ కామెంట్స్

టాలీవుడ్ అగ్ర హీరోలపై అల్లు అర్జున్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అన్‌స్టాపబుల్ సీజన్ -4కు అతిథిగా హాజరైన ఆయన బాలయ్య అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు.

టాలీవుడ్ అగ్ర హీరోలపై అల్లు అర్జున్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అన్‌స్టాపబుల్ సీజన్ -4కు అతిథిగా హాజరైన ఆయన బాలయ్య అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు. టాలీవుడ్ స్టార్ హీరోలు పవన్‌కల్యాణ్( మహేశ్‌బాబు, ప్రభాస్, బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ గురించి ఇలా చెప్పారు.పవన్ కల్యాణ్: కల్యాణ్ గారి ధైర్యం నాకు ఇష్టం. నేను చాలామంది లీడర్స్‌ను దగ్గర నుంచి చూశాను. కానీ.. లైవ్‌లో దగ్గరి నుంచి చూసిన డేరింగ్ పర్సన్ కల్యాణ్ గారు.మహేశ్ బాబు: అందరూ ఆయన అందం గురించే మాట్లాడతారు. కానీ.. ఆయన కమ్‌బ్యాక్స్ చాలా బాగుంటాయి. ఫెయిల్యూర్స్ తర్వాత ఆయన కమ్‌బ్యాక్స్ నాకు ఇష్టం. తెలుగు సినిమా స్టాండర్డ్స్ పెంచిన వ్యక్తి.ప్రభాస్: ఆరడుగుల బంగారం. మేమిద్దరం ఆ్నహితులం. నాకు చాలా ఇష్టం. ప్రతి సంవత్సరం నేను క్రిస్మస్ ట్రీ పెడతాను. ప్రభాస్‌కు ఈ విషయం తెలిసి నాకోసం యూరప్ నుంచి డెకరేషన్ ఐటెమ్స్ తీసుకొచ్చారు.

రణ్‌బీర్ కపూర్: బాలీవుడ్‌లో ఈ జనరేషన్‌లో వావ్ అనిపించే యాక్టర్. నేను, రణ్‌బీర్ మల్టీరర్ చ్టేస్త అద్భుతంగా ఉంటుంది" అని బన్నీ అన్నారు.

అలాగే ఈ షోలో అల్లు అర్జున్ తల్లి నిర్మల కూడా పాల్గొన్నారు. బన్నీ గురించి పలు విషయాలు చెప్పుకొచ్చారు.అల్లు నిర్మల: హీరో అయ్యాక ఒకరోజు నా దగ్గరకు వచ్చి నేను ఒక అమ్మాయిని ఇష్టపడుతున్నా. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నా అన్నాడు. నువ్వు ఆ అమ్మాయితో సంతోషంగా ఉండగలను అని అనుకుంటే చేసుకోమని చెప్పా.

## సినిమా వార్తలు పల్లె వెలుగు

## బన్నీతో శ్రీలీల క్రాష్ కోర్సు

టాలీవుడ్‌లో ఈ జనరేషన్ హీరోయిన్స్‌లో గొప్ప డాన్సర్ ఎవరంటే గుర్తొచ్చే మూడు నాలుగు పేర్లలో శ్రీ లీల (%ూష్ట్రతీవవ శ్రీవవశ్రీఖ%) ఒకటి. ఆమె డాన్స్ చూసిన వారంతా ఆమెలో ఎముకలు ఉన్నాయా? లేవా అన్నంత ఆశ్చర్యానికి లోనవుతారు. అంతగా యువత మదిని తన డ్యాన్స్‌తో గెలుచుకుంది. ప్రస్తుతం ఆమె 'పుష్ప ది రూల్' (%ూబంష్ట్రజూఖ% 2) భాగమైన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమాలో ఆమె 'కిస్సిక్' అనే ఐటమ్ సాంగ్‌లో భాగమయ్యారు. ఇటీవల షూట్‌లో కూడా పాల్గొన్నారు. అల్లు అర్జున్‌తో వర్క్ చేయడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

ఈమేరకు ఆయనకు సర్‌ప్రైజ్ గిఫ్ట్ పంపించారు. "టు బన్నీ సర్.. ప్రేమ, గౌరవంతో ఈ నోట్ మీకు పంపిస్తున్నాను. మీతో వర్క్ చేయడం నాకెంతో అందమైన అనభూతిని పంచింది. నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే అనుభూతిని అందించినందుకు ధన్యవాదాలు. నిజం చెబుతున్నా ఈ ఐదారు రోజులు నాకు ఒక క్రాష్ కోర్సులా ఉంది. ఇది కేవలం ఆరంభం మాత్రమే. మీకు, మీ కుటుంబానికి నా ప్రేమాభినందనలు" అని ఆమె రాసుకొచ్చారు. తగ్గేదేలే, శ్రీవల్లి, సామి, వైల్డ్ ఫైర్ వంటి హ్యాష్‌ట్యాగ్స్ జత చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను అల్లు అర్జున్ ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. "థ్యాంక్యూ మై డియర్. మీ మాటలు నా మనసుని తాకాయి.. నువ్వు మరెన్నో విజయాలు అందుకోవాలి" అని తెలిపారు. అంతే కాకుండా శ్రీలీలను డ్యాన్సింగ్ క్వీన్ అని పేర్కొన్నారు.

'పుష్ప ది రైజ్'కు సీక్వెల్‌గా 'పుష్ప ది రూల్' తెరకెక్కుతోంది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో శ్రీవల్లిగా రష్మిక మందన్నా నటిస్తున్నారు. కూలీగా ఉన్న పుష్పరాజ్ ఎర్రచందనం స్మగ్లింగ్ సిండికేట్‌కు నాయకుడిగా మారిన తర్వాత పుష్పరాజ్ ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? చుట్టుపక్కల గ్రామాల వారికి ఏవిధంగా సాయం చేశాడు? అనే విషయా?ను 'పుష్ప ది రూల్'లో చూడొచ్చు.

## యుగంధర్'గా ఆది సాయికుమార్

ఆది సాయికుమార్ హీరోగా యశ్వంత్ (%ఘంష్ట్రఘుత్ష్ట%) దర్శకత్వంలో శ్రీ పినాక మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై ప్రదీప్ జూలూరు నిర్మిస్తున్న క్రైమ్-యాక్షన్ థ్రిల్లర్ '%ూ×% యుగంధర్' మేఘు లేఖ హీరోయిన్. శనివారం పూజా కార్యక్రమంతో ఈ చిత్రం గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. ముహూర్తపు సన్నివేశానికి హీరో సందీప్ కిషన్ క్లాప్ ఇచ్చారు. సాయి కుమార్ మేకర్స్ కి స్క్రిప్ట్ అందించారు.ఈ సందర్భంగా మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు.

సాయి కుమార్ మాట్లాడుతూ "ఈ సినిమాకి ఈటీవీ విన్ అసోసియేట్ అవ్వడం ఫస్ట్ సక్సెస్. టైటిల్ చాలా పవర్ ఫుల్ గా ఉంది. చాలా మంచి యంగ్ టీమ్ తో కలిసి పని చేస్తున్నారు. మంచి సినిమా చేస్తే ఆదరించడానికి ఆడియన్స్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. అలాంటి మంచి ప్రయత్నం ఇది. మనం చేసే పని త్రికరణ శుద్ధిగా చేస్తే విజయం దానంతట అదే వస్తుంది. ప్రేమకావాలి సినిమాతో ఆది జర్నీ మొదలైంది. 2025 ఆదికి ఒక మంచి కొత్త సంవత్సరం అవ్వాలని మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

ఆది సాయి కుమార్ మాట్లాడుతూ "ఒక యంగ్ టీమ్ తో కలిసి పని చేస్తున్నాం. చాలా కొత్తగా ప్రజెంట్ చేస్తారని నమ్మకం ఉంది. కంటెంట్ నమ్మి సినిమాని చేస్తున్నాం. ప్రదీప్ గారు చాలా పాషనెట్ ప్రొడ్యూసర్. ఈ సినిమా కథ నచ్చి వాళ్ళు రైట్స్ తీసుకుని సినిమాని ముందుకు తీసుకొస్తున్నారు. 18 నుంచి షూట్ స్టార్ట్ కాబోతుంది. ఈసారి ఖచ్చితంగా హిట్ కొడుతున్నాం. లాంచింగ్ ఈవెంట్ కి వచ్చిన సందీప్ కి థాంక్యూ. తను ఎప్పుడు తోడుగా ఉంటాడు. మీ అందరి సపోర్టు ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను' అన్నారు.

రాకేందు మౌళి మాట్లాడుతూ "ప్రతి నాయకుడి పాత్రలో నటిస్తున్నాను. నేను కొన్నాళ్ళుగా కేవలం రచన పైన దృష్టి పెట్టాను. బాగా నచ్చితే గాని ఏ పాత్రని చెయ్యట్లేదు. ఈ కథ నాకు చాలా నచ్చింది. అందుకే ఆ క్యారెక్టర్ చేయడానికి ఒప్పుకున్నాను. ఆది గారితో కలిసి ఫస్ట్ టైం వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి మంచి కథతో ముందుకు వస్తున్న నిర్మాతలకి కంగ్రాజులేషన్స్. చాలా మంచి థ్రిల్లర్ ఇది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది' అన్నారు.

నిర్మాత ప్రదీప్ మాట్లాడుతూ.. ఇది చాలా డిఫరెంట్ స్టోరీ. ఈ కథ వినగానే మా మైండ్ లోకి ఆది గారు వచ్చారు. ఈ సినిమా ఒప్పుకున్నందుకు ఆయనకి థాంక్యూ సో మచ్. ఈటీవీ వారి సపోర్ట్ కు థాంక్ యూ' అన్నారు.

## 'కంగువ' కోసం దిశా పటాని..

ఇటీవల రిలీజైన 'కంగువ' సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ టాక్ సొంతం చేసుకుంది. అయితే ఈ సినిమాలో ఫిమేల్ లీడ్‌గా నటించిన బాలీవడ్ హాట్ క్వీన్ 'దిశా పటాని' ఎంత రెమ్యునరేషన్ తీసుకుందో తెలిస్తే మీ మైండ్ దిమ్మ దిరిగి పోవాల్సిందే. ఇంతకీ ఆమె ఏంత ఛార్జ్ చేసింది అంటే..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించిన ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందించారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఇటీవల రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ టాక్ సొంతం చేసుకుంది. అయితే ఈ సినిమాలో ఫిమేల్ లీడ్‌గా నటించిన బాలీవడ్ హాట్ క్వీన్ 'దిశా పటాని' ఎంత రెమ్యునరేషన్ తీసుకుందో తెలిస్తే మీ మైండ్ దిమ్మ దిరిగి పోవాల్సిందే. ఇంతకీ ఆమె ఏంత ఛార్జ్ చేసింది అంటే..

'కంగువ' సినిమాలో దిశా పటాని అంతగా ఆకట్టుకోలేపోయింది. కేవలం ఆ సినిమానే కాదు ఆమె గతంలో నటించిన ఏ క్యారెక్టర్‌లోను పెద్దగా ఆకట్టుకోలేకపోతుంది. కేవలం శరీరా సౌందర్యాన్ని చూసి మాత్రమే దర్శకులు ఛాన్సులు ఇస్తున్నారా అంటూ ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. ఆమె ఏ సినిమా కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఛార్జ్ చేసింది. దీంతో అభిమానులు ఫుల్ ఫైర్ అవుతున్నారు.

ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే.. కొన్ని వందల ఏళ్ళ క్రితం సముద్రాన్ని ఆనుకొని ప్రణవ కోన, రుధిర కోన, కపాల కోన, హిమ కోన, చీకటి కోన అని ఐదు ప్రాంతాలు ఉన్నాయి. ఒక్కో కోనకు ఒక్కో పాలకుడు ఉంటాడు. ప్రణవ కోనకి కంగువా (సూర్య) పాలకుడు. చాలా గొప్ప వీరుడు. కపాల కోనకు ఉధిరన్ (బాబీడియోల్) పాలకుడు. సముద్రం మీదుగా ఆ ప్రాంతానికి వచ్చిన రోమన్ చక్రవర్తి ప్రణవ కోనను తన వశం చేసుకోవాలనుకుంటాడు. ఐదు కోనల మధ్య అంతర్ యుద్ధం వచ్చేలా ప్రణాళిక రచిస్తాడు. ఇందులో ప్రణవ కోన, హిమ కోన ఒక పక్షం. మిగిలిన మూడు కోనలు మరో పక్షం. అయితే యుద్ధం సమీపంలో ఉండగా పలోమా అనే ఓ చిన్నపిల్లాడి కోసం.. ప్రణవ కోనని వదిలి చీకటి కోన అనే చోటుకి వెళ్లిపోతాడు కంగువా. ఇంతకీ ఈ పలోమా ఎవరు? అతని కోసం కంగువా ఎందుకు రాజ్యాన్ని విడిచాడు? మొత్తం ప్రణవ కోన జాతిని అంతం చేయడానికి వచ్చిన కపాల కోన నాయకుడు బాబీ డియోల్ లక్ష్యం నెరవేరిందా? తమ జాతిని రక్షించడానికి కంగువా రణ రంగంలో దిగాడా లేదా? ఇది ఒక కథ.

అయితే.. ఫ్రాన్సిస్ (సూర్య) గోవాలో ఓ బౌంటీ హంటర్. పోలీసులు కూడా చేయలేని పనులు చేసే క్రమంలో జీటా అనే బాలుడిని కలుసుకుంటాడు. ఫ్రాన్సిస్, జీటా కలుసుకోగానే ఇద్దరికీ ఏదో తెలియని సంబంధం ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. జీటా సమస్యలో ఉన్నాడని తెలుసుకున్న అతను జీటాని కాపాడేందుకు ప్రయత్నం చేస్తాడు. అసలు జీటాని వెంటాడుతున్నది ఎవరు? ఫ్రాన్సిస్, జీటా, 1070 సంవత్సరాల నాటి ప్రణవకోన యువరాజు కంగువా (సూర్య)కి మధ్య సంబంధం ఏమిటి? అన్నది తెరపైనే చూడాలి.

## 'ధనుష్.. ఎందుకంత అసూయ'.. నయనతార హాట్ కామెంట్స్

సౌతిండియా లేడి సూపర్ స్టార్ 'నయనతార' స్టార్ హీరో ధనుష్‌పై విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా ఆమె ధనుష్‌కి బహిరంగ లేఖ రాశారు. ధనుష్ వ్యక్తిత్వాన్ని టార్గెట్ చేస్తూ ఆమె తీవ్ర విమర్శలు చేశారు. "ఫ్యాన్స్‌కి సినిమా వేదికలపై నీతులు చెప్పే నీకు.. మిగతా తోటి ఆర్టిస్ట్‌తో ఎలా నడుచుకోవాలో తెలీదా" అంటూ మండిపడ్డారు.

సౌతిండియా లేడి సూపర్ స్టార్ 'నయనతార' స్టార్ హీరో ధనుష్‌పై విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా ఆమె ధనుష్‌కి బహిరంగ లేఖ రాశారు. ధనుష్ వ్యక్తిత్వాన్ని టార్గెట్ చేస్తూ ఆమె తీవ్ర విమర్శలు చేశారు. "ఫ్యాన్స్‌కి సినిమా వేదికలపై నీతులు చెప్పే నీకు.. మిగతా తోటి ఆర్టిస్ట్‌తో ఎలా నడుచుకోవాలో తెలీదా" అంటూ మండిపడ్డారు. ఒక డాక్యుమెంటరీ రైట్స్ విషయంలో మొదలైన వీరిద్దరూ గొడవ ఇప్పుడు బహిరంగంగా రచ్చ చేస్తోంది. ఇంతకీ ఏమైందంటే..

2015లో 'నానుమ్ రౌడీ ధాన్'(నేను రౌడీనే) అనే చిత్రాన్ని నయనతార, విగ్నేష్ జంటగా ధనుష్ నిర్మించారు. ఈ సినిమాతోనే ప్రేమలో పడ్డ నయనతార, విగ్నేష్ ఘనంగా పెళ్లి కూడా చేసుకున్నారు. ఈ పెళ్లిని డాక్యుమెంటరిగా చిత్రీకరించి నెట్‌ఫ్లిక్స్‌లో ఎప్పుడో విడుదల చేయాల్సి ఉంది. కానీ.. తీవ్ర ఆలస్యం అయ్యింది. దీనికి ప్రధాన కారణం ధనుష్ అని తెలుస్తోంది. ఈ డాక్యుమెంటరీలో నయనతార జీవితంలో ఎంతో ప్రధానమైన 'నానుమ్ రౌడీ ధాన్' సినిమా క్లిప్స్, లిరిక్స్ వాడుకునేందుకు ధనుష్ నిరాకరించాడు. అలాగే ఈ డాక్యుమెంటరీ ట్రైలర్‌లో సినిమాలోని 3 సెకన్ల విజువల్స్ వాడుకున్నందుకు ధనుష్ రూ. 10 కోట్లు డిమాండ్ చేశాడట. దీంతో ఆమె ధనుష్‌పై తీవ్రంగా ఫైర్ అయ్యింది.ఈ సినిమా సక్సెస్ అయినందుకు ధనుష్ సంతోషపడకుండా అసూయని పెంచుకున్నారని ఆమె ఆరోపించారు. "మేము సినిమా షూటింగ్‌లో మా పర్సనల్ కెమెరాలతో షూట్ చేసుకున్న 'బిహేండ్ ది సీన్స్'ని కూడా వాడుకోకుండా మా జీవితాలపై పెత్తనం చెలాయించే హక్కు నీకు ఎక్కడిదంటూ" ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రి, సోదరుల సహాయంతో ఇండస్ట్రీలో గొప్ప యాక్టర్‌గా ఎదిగిన మీకు ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇంత స్థాయికి చేరుకున్న మాపై మీరు ప్రవర్తిస్తున్న తీరు బాలేదని అన్నారు. 'కేవలం ప్రేమని పంచండి' అంటూ ఆమె లేఖ ముగించారు.